

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




తిరుమల స్వామివారిని దర్శించుకున్న మారిషస్ ప్రధానమంత్రి దంపతులు

-తిరుమల,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 176 | ది. 16-9-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 176 | Date : 16-9-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# సంక్షేమం అంటే దానం కాదు... సాధికారతకు మార్గం

- హాస్టళ్లకు కొత్త లుక్ రావాలి... హాస్టళ్ల నిర్మాణాలకు, మరమ్మతులకు నిధులిస్తాం
- యువత ఉపాధి కోసం జాబ్ మేళాలు నిర్వహించండి
- త్వరలో శాశ్వత కుల ధృవపత్రాలు
- విద్యా రుణాలపై వడ్డీ భారం తగ్గించేలా త్వరలో కొత్త పథకం
- ప్రాంతాల మధ్య అభివృద్ధిలో పోటీ
- తొలిరోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు



**అమరావతి,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** సంక్షేమం అంటే పేదలకు చేసే దానం కాదు... వారి అభివృద్ధికి, సాధికారతకు మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అన్ని మార్గాలను వినియోగించుకుందామని చెప్పారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్‌లు, సూపర్ సిక్స్ పథకాల అమలు, డ్వాక్రా, మెప్మా గ్రూపుల పనితీరు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...''ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమం %-% అభివృద్ధి రంగాలకు సమతూకంగా నిధులు ఖర్చు చేస్తున్నాం. మూలధన వ్యయం కూడా చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం, తల్లికి వందనం అందరికీ అందించాం. లబ్దిదారులకు సాయం అందే విషయంలో తలెత్తే చిన్నచిన్న లోటుపాట్లను కలెక్టర్లు సరిదిద్దాలి. మెగా డీఎస్సీ ద్వారా యువతకు 16,347 ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పటికే 6 వేలకు పైగా పోలీసు విభాగంలో ఉద్యోగాలిచ్చాం. ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తాం. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకే ఉద్యోగాలు ఇచ్చేలా ఉన్న జీవో-3ను సుప్రీం కోర్టు రద్దు చేసింది. దీనిపై ఏం చేయాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. అలాగే ప్రైవేటు రంగంలోనూ జాబ్స్ వచ్చేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు వచ్చేలా జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలి." అని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం స్త్రీ శక్తి విజయవంతమైంది. ఈవీ బస్సులతో ఖర్చు తగ్గుతుంది. కమర్షియల్ కాంప్లెక్సుల నిర్మాణం, కార్గో ద్వారా ఆర్టీసీ ఆదాయం సమకూర్చుకోవచ్చు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా ఏటా రూ.33 వేల కోట్ల వ్యయం చేస్తున్నాం. అక్టోబరు 1వ తేదీన 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం చేస్తాం." అని చంద్రబాబు పేర్కొన్నారు.

**అన్ని వర్గాలకూ అండగా...** వడ్డెరలకు క్వారీల్లో రిజర్వేషన్లు పెట్టడంతో పాటు సీనరేజీలో మినహాయింపు ఇస్తాం. ఇమామ్, మౌజన్లకు కూడా గౌరవవేతనం ఇస్తున్నాం. విజయవాడలో హజ్‌హౌస్ త్వరలోనే పూర్తి అవుతుంది. హజ్ యాత్రికులకు రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తున్నాం. మసీదుల నిర్వహణకు నెలకు రూ.5 వేలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. అన్ని దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లోనూ బ్రాహ్మణులకు చోటు కల్పించాం. నిర్మాణ రంగంలో వర్కర్ల సంక్షేమం కోసం కూడా బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. శాశ్వత కుల ధృవీకరణ పత్రం కూడా త్వరలోనే జారీ చేస్తున్నాం. అల్లూరి సీతారామరాజు పేరును భోగాపురం ఎయిర్ పోర్టుకు పెడతాం. కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించాం. తోట చంద్రయ్య, అమర్నాథ్ గౌడ్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యలపై విచారణకు ఆదేశించాం. మత్స్యకారుల సేవలో భాగంగా వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరక్కుండా ఎస్సీ వర్గీకరణను కూడా విజయవంతంగా పూర్తి చేశాం. డ్రైవర్ల సాధికారిక సంస్థ ఏర్పాటు చేసే అంశం పరిశీలిస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున వేతనం ఇస్తున్నాం. అర్చకులకు గౌరవ వేతనం రూ.15 వేలకు పెంచాం. వేద విద్యార్థులకు రూ.3 వేలు ఇస్తున్నాం. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. అసంపూర్తిగా ఉన్న కాపు భవనాలను పూర్తి చేసేలా కార్యాచరణ చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారిని ఆదుకునేందుకు కార్యాచరణ చేపట్టాం. రజకులకు దోబీ ఘాట్లు, షెడ్లు, ఇస్త్రీ చేయడానికి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలి. 200 యూనిట్లు హ్యాండ్లూమ్‌కు, 500 యూనిట్లు పవర్ లూమ్స్ ఉన్నవారికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం." అని ముఖ్యమంత్రి వివరించారు.

**విద్యార్థికి చేయూత-వైద్యానికి భరోసా..** "పాఠశాలల్లో ఉన్న వసతులతో 10 తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చూడాలి. ఉన్నత విద్య చదువుకునే విద్యార్థులకు కేంద్రం నుంచి పావలా వడ్డీ కింద ఎంతైనా రుణం తీసుకునే అవకాశం ఉంది. ఆ వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేలా విధానాలను రూపొందించండి. సంక్షేమ హాస్టళ్లను కలెక్టర్లు తప్పని సరిగా సందర్శించాలి.

# వికసిత్ భారత్‌కు మహిళల నేతృత్వంలోని అభివృద్ధి ప్రధానం: లోక్‌సభ స్పీకర్

- మహిళల విద్య, ఆరోగ్యం, వ్యవస్థాపకత మరియు డిజిటల్ చేరికను పెంపొందించడానికి తిరుపతి తీర్మానం అవలంబించబడింది
- ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో మహిళా సాధికారతపై శాసనసభ కమిటీల మొదటి జాతీయ సమావేశం ముగింపు



**తిరుపతి(పి.ఐ.బి.),సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో 'తిరుపతి తీర్మానం' అవలంబనతో ముగిసిన మహిళా సాధికారతపై పార్లమెంటరీ మరియు శాసనసభ కమిటీల మొదటి జాతీయ సమావేశంలో మహిళలకు స్థిరమైన ఆర్థిక సాధికారత నమూనాల అవసరాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు నొక్కిచెప్పారు.. మహిళా సాధికారతకు అంకితమైన చారిత్రాత్మక పార్లమెంటరీ సమావేశ వేడుకలో లోక్‌సభ స్పీకర్ తన వ్యాఖ్యలను చేస్తూ, మహిళా సాధికారత సామాజిక ఆవశ్యకత మాత్రమే కాకుండా ఆర్థిక అవసరం కూడా అని నొక్కి చెప్పారు. మహిళల ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు మరియు వ్యవస్థాపకతలో పెట్టుబడి పెట్టడం ద్వారా, భారతదేశం మానవ మూలధనం యొక్క విస్తారమైన రిజర్వాయర్‌ను అన్‌లాక్ చేయగలదని, అలాగే అభివృద్ధి యొక్క స్థిరమైన సామాజిక-ఆర్థిక నమూనాను నిర్మించగలదని ఆయన అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా భారతదేశం సాగించే ప్రయాణంలో మహిళల నాయకత్వం మరియు సహకారం చాలా కీలకమైనదని శ బిర్లా ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. కేంద్రం మరియు రాష్ట్రాలలో తమ అనుభవాల ద్వారా శాసనసభ్యులు సమావేశమై తమ ఆలోచనలను పంచుకోవడానికి ఇటువంటి సమావేశాలు ఒక చక్కని వేదికను అందిస్తాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముగింపు ప్రసంగం చేశారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా, లోక్‌సభ స్పీకర్ భారతదేశంలో ప్రజాస్వామ్యం కేవలం ఒక రాజకీయ ఏర్పాటు మాత్రమే కాదని, అది ఒక నాగరిక విలువ మరియు జీవన విధానం అని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యానికి తల్లిగా పిలువబడే భారతదేశం శతాబ్దాలుగా సమానత్వం, సంభాషణ మరియు భాగస్వామ్యం అనే సూత్రాలను సమర్థిస్తోందని, ప్రజాస్వామ్యం దేశ సాంస్కృతిక మరియు సామాజిక నిర్మాణంలో లోతుగా వేళ్లూనుకుందని ఆయన పేర్కొన్నారు.. మహిళా సాధికారతను కేవలం సంక్షేమానికి సంబంధించిన అంశంగా మాత్రమే చూడకూడదని, జాతీయ అభివృద్ధికి పునాదిగా చూడాలని స్పీకర్ బిర్లా నొక్కి మరీ చెప్పారు. విద్య ద్వారా మహిళా విముక్తి కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే వంటి సంస్కర్తల మార్గదర్శక పాత్రను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారుబీ అలాగే 100 శాతం అక్షరాస్యత సాధించడంలో గ్రామాల్లోని వృద్ధ మహిళలకు విద్యను అందించిన మహారాష్ట్రలోని పాఠశాలల ఉదాహరణను ఉదహరించారు. ఇటువంటి చొరవలు సమకాలీన విధానాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ మరియు వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన మహిళల విజయాలను ప్రస్తావించిన స్పీకర్, విద్య, వ్యవస్థాపకత మరియు సమాజ నాయకత్వంలో వారి నైపుణ్యతకు అవకాశాలు కల్పించినప్పుడు, పరివర్తన ఫలితాలను ఇస్తుందని చూపిస్తుందని అన్నారు. ఈ అవకాశాలను సమాజంలోని ప్రతి భాగానికి విస్తరించేందుకు పునరుద్ధరణకు కృషి చేయాలని, తద్వారా భారతదేశ పురోగతిలో మహిళలు సమాన వాటాదారులుగా పూర్తిగా పాలుపంచుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు..లింగ ప్రతిస్పందన బడ్జెటింగ్ కేవలం ఆర్థిక యంత్రాంగం మాత్రమే కాదు, జాతీయ అభివృద్ధి అజెండాలో మహిళల అవసరాలను ఏకీకృతం చేసే సామాజిక-ఆర్థిక నమూనా సైతం అని స్పీకర్ ఈ సందర్భంగా హైలైట్ చేశారు. మహిళలకు ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాలు మరియు జీవనోపాధికి సమాన ప్రాప్తిని నిర్ధారించడం ద్వారా, వారు దేశ వృద్ధి ప్రయాణంలో పూర్తిగా పాల్గొనడానికి మరియు నాయకత్వం వహించడానికి వీలు కల్పించడం ద్వారా బడ్జెట్‌లు సామాజిక న్యాయానికి సాధనంగా పనిచేయాలని నొక్కి చెప్పడం జరిగింది. వనరుల కేటాయింపులో లింగ దృష్టిని వర్తింపజేయడం వల్ల మహిళల ఆందోళనలు పరిధీయమైనవిగా పరిగణించబడకుండా ప్రధాన స్రవంతి ప్రణాళికలో కలిసిపోతాయని ఆయన అన్నారు. మంత్రిత్వ శాఖలు, అలాగే రాష్ట్ర విభాగాలలో లింగ బడ్జెట్ సెల్స్‌ని సంస్థాగతీకరించాలని, మహిళల ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాలు, వ్యవస్థాపకత మరియు రుణ ప్రాప్యత కోసం కేటాయింపులను పెంచాలని మరియు లింగ-విభజిత డేటా ద్వారా ఫలితాలను పర్యవేక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటువంటి చర్యలు, బడ్జెట్‌ను సామాజిక న్యాయం మరియు సమ్మిళిత వృద్ధికి సాధనంగా మారుస్తాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల అవకాశాలు మరియు సవాళ్లను ప్రస్తావించిన స్పీకర్ బిర్లా, డిజిటల్ యుగంలో మహిళలు వెనుకబడిపోకూడదని అన్నారు. డిజిటల్ అంతరాన్ని తగ్గించడం, సైబర్ భద్రతను నిర్ధారించడం, అలాగే డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాలను విస్తరించడం వంటివి మహిళలను సాంకేతికత యొక్క చురుకైన సృష్టికర్తలుగా శక్తివంతం చేయడానికి చాలా అవసరం. మహిళా సాధికారతను ముందుకు తీసుకెళ్లడానికి స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను నిర్దేశించిన 'తిరుపతి తీర్మానం'ను సమావేశం ఏకగ్రీవంగా అవలంబించింది. అన్ని మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో లింగ దృష్టిని వర్తింపజేయడం, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు మరియు వ్యవస్థాపకతకు కేటాయింపులను పెంచడం, లింగ ప్రతిస్పందనాత్మక బడ్జెటింగ్‌ను సంస్థాగతీకరించడం, అలాగే జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో సాంకేతిక సామర్థ్యాన్ని బలోపేతం చేయడం గురించి తీర్మానం నొక్కి చెప్పింది. డిజిటల్ అంతరాన్ని తగ్గించడం, రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, సైబర్ భద్రతను నిర్ధారించడం, డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాలను విస్తరించడం, అలాగే మహిళలను సాంకేతికత యొక్క చురుకైన సృష్టికర్తలుగా మార్చడం వంటి వాటికి కూడా ఇది కట్టుబడి ఉంది.

# వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ బాధ్యత సర్పంచ్ లదే

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** రాష్ట్రమంతటా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే నిర్వహణ అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎల్ఈడీ లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరమున్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాత్రి పూట ఎల్ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్ కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎల్ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ అధ్వర్యంలో ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సోమవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, జీ హెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీజన ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో అన్ని ఎల్ఈడీ లైట్లను హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్ఈడీ లైట్లు ఉన్నాయని, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ సీఎంకు నివేదించింది. గతంలో ఉన్న ఏజెన్సీ కాంట్రాక్టు ముగియటంతో ఇప్పుడు చాలాచోట్ల లైట్లు వెలగటం లేదని, నిర్వహణ కూడా సరిగా జరగలేదని అధికారులు నివేదించారు. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎల్ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కాగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించుకోవాలని సీఎం సూచించారు. ఎల్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు, నిరంతరం అవి పనిచేస్తున్నాయా లేదా, ఏయే ప్రాంతాల్లో ఇబ్బందులున్నాయో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ.8 కోట్ల కరెంటు బిల్లు చెల్లించాల్సి వస్తుందని, విద్యుత్తు ఆదా చేసేందుకు సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు.


మహారాజశ్రీ 7వ అదనపు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) కోర్ట్, విజయవాడ

O.S. నెం. 194/2024

Between:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ విజయవాడ బ్రాంచ్, రిప్ బై బ్రాంచ్ మేనేజరు ... వాది

మరియు

మెసెర్స్ లాండ్రీ కింగ్ మరి నలుగురు ... ప్రతివాదులు

పైన తెలిపిన దావాలో నాలుగవ ప్రతివాది అయిన వసుపులేట శ్రీనివాసరావు, తండ్రి : శోభనాచలం, డోర్ నెం. 44-15-112, బుడమేరు కట్ట, గుణదల, విజయవాడ-4 వారి యొక్క హాజరు నిమిత్తం ది 26-09-2025 నకు వాయిదా వేసి యున్నారు.

అందువలన సదరు పసుపులేటి శ్రీనివాసరావు గారు సదరు తేదీన, సదరు కోర్టులో ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై పైన తెలిపిన దావాలో వారు తెలుపు కొనునది ఏమైనా ఉన్న యడల తెలుపుకోగలరు. అలా రాని యడల వారు తెలుపుకొనునది ఏమీ లేదని భావించి వారి పరోక్షంలో తీర్పు చెప్పబడుతుందని తెలపటమైనది.

ఇట్లు

ఆలూరి సుధాకరరావు

అడ్వొకేట్

మారుతీనగర్, విజయవాడ-4.

సెల్ నెం. 9392133535

15-09-2025


# బ్యాంకుల్లో డ్వాక్రా సంఘాల పొదుపు రూ.20,739 కోట్లు

- దేశంలోనే నెంబర్ వన్ మన డ్వాక్రా సంఘాలు
- రుణాల ఎగవేత కేవలం 0.02 శాతం మాత్రమే
- వాళ్లకు రుణాలివ్వడానికి ముందుకొస్తున్న బ్యాంకులు
- డ్వాక్రాల కోసమే ప్రత్యేక ఎస్ ఎల్ బీసీ సమావేశాలు
- రాష్ట్రంలో 875 మిల్లెట్ కేఫ్‌ల ఏర్పాటు
- సెర్ప్ కార్యదర్శి వి. కరుణ వెల్లడి
- సెర్ప్ కార్యదర్శికి ముఖ్యమంత్రి ప్రశంసలు





**అమరావతి,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు బ్యాంకుల్లో రూ.20,739 కోట్లు పొదుపు చేశారని, ఇందులో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందని సెర్ప్ కార్యదర్శి వి. కరుణ తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె సెర్ప్ కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు రుణాలు పొందేలా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు. డ్వాక్రా సంఘాల్లో రుణాల ఎగవేత శాతం కేవలం 0.02 శాతం మాత్రమే ఉందని, కాబట్టి ఈ సంఘాలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సైతం వెనుకాడటం లేదని, బ్యాంకర్లు ఎంతో సంతోషంగా రుణాలు ముందుకు వస్తున్నారన్నారు. ఇటీవలే డ్వాక్రా సంఘాల కోసమే ప్రత్యేకంగా స్టేట్ లెవల్ బ్యాంకర్ల సమావేశం నిర్వహించామన్నారు. ప్రస్తుతం రూ.40,424 కోట్లతో స్త్రీనిధి, ఉన్నతి బ్యాంకు లింకేజీ కల్పించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, మొత్తం 8.32 లక్షల డ్వాక్రా సంఘాలున్నాయని వెల్లడించారు. పొదుపు సంఘాలు తీసుకుంటున్న రుణాల్లో 74 శాతం సంపద సృష్టి, 13 శాతం ఉత్పాదక రుణాలు, 13 శాతం వినియోగం కొరకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాల పనితీరుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విషయంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందన్నారు. ఏడాది యువతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. మూడు నాలుగు సంఘాల్లో కనీసం ఒక యువతి అయినా సభ్యురాలుగా ఉండేలా చూస్తున్నామని తెలిపారు.

**పాడి రంగం పట్ల మహిళల ఆసక్తి..** రాష్ట్రంలోని పొదుపు సంఘాల్లోని మహిళలు ఎక్కువగా పాడి పరిశ్రమ పట్ల ఎక్కువ ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. 6,84,876 పాడి జీవాల కొరకు రుణాలు కావాలని కోరుతున్నారని, ఈ రుణాల విలువ రూ.8,989 కోట్లు ఉందన్నారు. వీటిలో ఇప్పటికే 3,39,820 మందికి రూ.4,415 కోట్లు రుణాలు అందించామన్నారు. మిగిలిన రుణాలు కూడా త్వరితగతిన పొందేలా జిల్లా


## ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా నందిగామ వాస్తవ్యులైన షేక్ అలీ బాబు (నా) కుమారుడు షేక్ జాన్ అఫ్రిద్ పేరు పొరపాటున షేక్ అఫ్రీన్ గా జనన ధ్రువీకరణ పత్రంలో నమోదు అయినందున సదరు పేరును షేక్ జాన్ ఆఫ్రిద్ గా మార్చుటకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు అని బహిరంగముగా తెలియజేయుచున్నాను.

ఇట్లు

షేక్ అలీ బాబు

నెహ్రూనగర్, నందిగామ

సెల్ : 9398588717.


# తీరనున్న యూరియా కష్టాలు

- మంత్రి విజప్తితో రాష్ట్రానికి అదనంగా మరో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ
- రాష్ట్రానికి మరో 5 ఓడల నుండి కేటాయింపులు
- ఇప్పటికే కేటాయించిన 40 వేల టన్నులకు ఇది అదనం
- సెప్టెంబర్ మాసంలో మొదటి 15 రోజులలో 1,04,000 మెట్రిక్ టన్నులు సరఫరా



**హైదరాబాద్,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటులో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం" అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటును పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు. ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రి అన్నారు. దేశీయ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోయినా, దిగుమతుల ద్వారా తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తామని కేంద్ర కార్యదర్శి హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## సామాజిక బాధ్యత తో టీజీఎస్ ఆర్టీసీ "యాత్ర దానం" పోస్టర్ ఆవిష్కరించిన ఏం.ఎల్. ఏ.



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లోని టీ.జి.ఎస్.ఆర్.టీ.సీ సామాజిక బాధ్యతలో భాగంగా వినూత్న సేవ కార్యక్రమం 'యాత్ర దానం' పోస్టర్ ను మియాపూర్-1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు,అసిస్టెంట్ మేనేజర్ అశ్విని దేవి తో కలిసి పోస్టర్ ను పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వ్యక్తుల పుట్టినరోజు,వివాహ వార్షికోత్సవాలు,పండుగలు,ఇతర శుభదినాలు వంటి ఆనందకర సందర్భములలోఆనాధలు, నిరాశ్రయులు, వృద్ధులు,దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు,పర్యాటక ప్రాంతాలు,విహార యాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ మహొన్నత సేవ లో భాగస్వాములవదలచినవారు వారి యొక్క సంతోషకరమైన రోజులో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల చిరునవ్వుల్లో ఆనందాన్ని పొందవచ్చు తాము కోరుకునే శుభదినాన టిఎస్ఆర్టిసి కి విరాళం అందజేసి ఆ విరాళం ఆధారంగా ఏసీ,సూపర్ లగ్జరీ బస్సు ధ్వారా విహారయాత్రలు ఏర్పాటు చేయించుకోవచ్చని తెలిపారు తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుందని యాత్రదానం కార్యక్రమం నిర్వహణ కోసం ప్రత్యేక నిధి సంస్థ ఏర్పాటు చేసిందన్నారు.వ్యక్తులతోపాటు ప్రజాప్రతినిధులు కార్పొరేట్ సంస్థలు ఎన్ఆర్ఐ,అసోసియేషన్లు ఎన్జీవోలు స్పాన్సర్ చేసి ఆనాథలు,నిరాశ్రయులు వృద్ధులు,దివ్యంగులు ,విద్యార్థులు,ప్రసిద్ధ దేవాలయాలకు,పర్యాటక ప్రాంతాలకు,విహారయాత్రలకు తీసుకెళ్ళచ్చని తెలిపారు.ఈ యాత్ర దినమును వ్యక్తులు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, కూడా వినియోగించుకోవచ్చని యాత్రదాన కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు,పర్యాటక సంస్థలను కవర్ చేస్తూ ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించారు.దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఏసి,సూపర్ లీగ్జరి,బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుందని,టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.డిపో మనగర్లను (మియాపూర్ -1,మియాపూర్-2)అధికారులను సంప్రదించి యాత్రదానం కింద బస్సులను బుక్ చేసుకోవచ్చని అదేవిధంగా హెల్ప్లైన్ నంబర్లు: 9959226153, 7659029882 మరియు టోల్ ఫ్రీ నెంబర్ : 040-69440000, 040-23450033 లకు కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లైతే,సంబంధిత అధికారులు తిరిగి సంప్రదించి పూర్తి వివరాలను తెలియజేస్తారని పిఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఆనాథలు ,నిరాశ్రయులు ,దివ్యంగులు,నిరుపేద విద్యార్థులకు జీవితంలో మరపురాని అనుభూతిని కలిగించవచ్చని పిఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.

## "విశ్వకర్మ స్ఫూర్తి" లెజెండరీ జాతీయ పురస్కార అవార్డు అందుకున్న మజోజు నరసింహ చారి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16 (వార్తాప్రభ) :** శ్రీ విరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ వారు శ్రీ విరాట్ విశ్వకర్మ మహొత్సవం 2025ను పురస్కరించుకొని సెప్టెంబర్ 14న ఆదివారం హుస్నాబాద్ నందు రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాలు లో జరిగిన శ్రీ విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమంలో తెలంగాణ మేడ్చల్ మల్కాజిగి జిల్లాకు చెందిన మజోజు నరసింహ చారి, జర్నలిస్టు, సమాజ సేవ రంగంలో కృషి చేసినందుకు కాను విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ వారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పీఠం సిద్దిపేట పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ స్వామి, గిన్నిస్ బుక్ వరల్డ్ అవార్డు గ్రహీత, బతుకమ్మ తల్లి గ్రంథకర్త డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య, విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్తు చైర్మన్ పోలోజు రాజకుమార్ చేతుల మీదుగా శ్రీ విశ్వకర్మ స్ఫూర్తి లెజెండరీ జాతీయ గౌరవ పురస్కారం తో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ వీర ధర్మ స్వామి, డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య, పోలోజు రాజకుమార్ఆచార్య అద్దంకి నాగరాజు ఆచార్య చెన్నుపల్లి శ్రీనివాస చారి తంగెళ్లపల్లి అరవిందస్వామి పోకూరి లక్ష్మణాచారి చేపూరి నరసింహ చారి మాజోజు నరసింహ చారి పొన్నకంటి శ్రీనివాసాచారి నారాయణ దాసు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.9,45,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలకు రండి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వానించిన తెలంగాణ అగర్వాల్ సమాజ్ ప్రతినిధి బృందం
- ఈనెల 22న శంషాబాద్‌లోని క్లాసిక్ కన్వెన్షన్ 3 లో 5149వ మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలు
- తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



**హైదరాబాద్ : సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలకు హాజరు కావాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ ప్రతినిధి బృందం సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వానించారు. 2025 సెప్టెంబర్ 22న సాయంత్రం శంషాబాద్‌లోని క్లాసిక్ కన్వెన్షన్ 3 లో 5149వ మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలు జరుగుతాయని సీఎం కు వారు వివరించారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ చేపట్టిన వివిధ కార్యక్రమాలను కూడా ఆయనకు ప్రతినిధి బృందం తెలిపారు. సమయం కుదిరితే ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని రేవంత్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన వారిలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా , సలహాదారులు బద్రి విశాల్ బన్సాల్, హరీష్ గుప్తా , సంజయ్ గుప్తా , యస్వావి ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ దేశంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఎల్లప్పుడూ తన సేవలను తను, మన, ధన రూపంలో మనస్ఫూర్తిగా అందించిందన్నారు. 1998లో గుజరాత్‌లో విధ్వంసకర తుఫాను, 1999లో ఒడిశాలో భయంకరమైన తుఫాను, 2004లో తమిళనాడులో సునామీ మహావిపత్తు, 2013లో కేదార్‌నాథ్‌లో వినాశకరమైన మేఘ విస్ఫోటనం, 2020లో కరోనా మహమ్మారి సమయంలో, సంస్థ సభ్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, అసంఖ్యాకమైన ప్రజలకు ఆహారం, మందులు, రక్తం, ఆక్సిజన్ యంత్రాలు మొదలైనవి అందించి, వారి ప్రాణాలను కాపాడటంలో మరపురాని ధైర్యాన్ని ప్రదర్శించారని ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యకలాపాలను సజావుగా కొనసాగించడానికి అగర్వాల్ సమాజ్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. శక్తివంతమైన సమాజం, ఉజ్వల భవిష్యత్తు ఈ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి, 'శక్తివంతమైన సమాజం మరియు ఉజ్వల భవిష్యత్తు' కోసం తన ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అనిరుధ్ గుప్తా వెల్లడించారు.సంస్థ కేంద్ర కమిటీ, శాఖలు ఏటా మహారాజా అగ్రసేన్ జీ జయంతి, హోలీ మిలన్, అన్నకూట్ దీపావళి స్నేహ మిలన్, సావన్ కీ సైర్, కవి సమ్మేళనం, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, వాణిజ్య ప్రదర్శనలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నారీ శక్తి మహిళా ఉత్సవ్ వంటి భారీ కార్యక్రమాలను నిర్వహిస్తాయని, ఈ కార్యక్రమాల్లో సమాజంలోని సభ్యులందరూ సమాన భావంతో పాల్గొంటారని అనిరుధ్ గుప్తా వివరించారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ 1998వ సంవత్సరంలో అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్‌లో స్థాపించబడింది. దీని ముఖ్య ఉద్దేశ్యం అగర్వాల్ సోదరులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారిని సైద్ధాంతికంగా, ఆచరణాత్మకంగా, వాణిజ్యపరంగా, ఆర్థికంగా బలోపేతం చేయడం, అలాగే రోజువారీ సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం, సామాజిక దురాచారాలను నిర్మూలించడం అన్నారు. ఆ సమయంలో, ఆలోచనాపరులు, ప్రగతిశీలురు, దూరదృష్టి గల అగ్రబంధువు శరద్ జీ పిట్టి వ్యవస్థాపక అధ్యక్షులుగా, బద్రీ విశాల్ జీ బన్సల్ గౌరవ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించారని చెప్పారు. అందరి అవిశ్రాంత కృషితో, నేటి అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో శాఖల ఏర్పాటు ప్రారంభమై నేడు ఈ మహా వృక్షానికి 100కు పైగా శాఖలు, వేలాది మంది సభ్యులు ఉన్నారన్నారు. సమాజ్ యొక్క ప్రధాన కార్యకలాపాలు వితంతువులకు సహాయ పింఛను, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు, వికలాంగ సోదరులకు వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం, మరియు వివాహ యోగ్యులైన యువతీ యువకులకు వివాహాలు కుదర్చడంలో మధ్యవర్తిత్వం, సమన్వయం అందించడం అన్నారు. శ్యామ్ నిశాన్ యాత్ర, కావడి యాత్ర, ఉజ్జయిని మహాకాళి యాత్ర, జగన్నాథ యాత్ర, బోనాల పండుగ, బతుకమ్మ ఉత్సవం, వినాయక చవితి, గణేష్ నిమజ్జన ఊరేగింపు వంటి సామాజిక, మతపరమైన కార్యక్రమాల సమయంలో ఈ సంస్థ అల్పాహారం, భోజన-ప్రసాదం, ఆరోగ్య సౌకర్యాలు, వేసవిలో చల్లని నీటి పంపిణీ కేంద్రాలు, శీతాకాలంలో దుప్పట్లు , బట్టలు, విద్యార్థులకు పుస్తకాలు , వ్రాత సామగ్రి, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలలో రోజువారీ అవసరమైన వస్తువులను అందిస్తుందని తెలిపారు. అంతేకాకుండా మృగశిర నక్షత్రం సందర్భంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆస్తమా మందు చేప ప్రసాదం కోసం బయటి నుండి వచ్చే ప్రజలకు వసతి, భోజనం, మార్గదర్శకత్వం వంటి ప్రాథమిక సౌకర్యాలను అందిస్తుందని పేర్కొన్నారు.

## అగ్రవాల్ సమాజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం





**హైదరాబాద్ : సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహారాజా అగ్రసేన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభమైంది.టోర్నమెంట్‌లో కేటగిరీలో పురుషుల సింగిల్స్ 8-14 సంవత్సరాలు, 14-20 సంవత్సరాలు, 20-45 సంవత్సరాలు, 45 సంవత్సరాల పైబడి నిర్వహించారు మహిళల సింగిల్స్ లో 8%-%14 సంవత్సరాలు, 14-20 సంవత్సరాలు, 20 సంవత్సరాల పైబడ ఉన్నారు.పురుషుల డబుల్స్ లో 14-20 సంవత్సరాలు, 20-45 సంవత్సరాలు, 45 సంవత్సరాల పైబడి ఉన్నారు.మహిళల డబుల్స్ లోప్రత్యేక కేటగిరీ లేదు. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో 14-20 సంవత్సరాలు, 20 సంవత్సరాల పై బడి ఉన్నారు. ఈ కేటగిరీల్లో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ అగ్రవాల్ సమాజ్ మానసరోవర్ శాఖ ద్వారా నిర్వహించారు. ఫుట్ బాల్ పోటీలకు 200మంది హజరు కాగా 140 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ పోటీల్లోస్పోర్ట్స్ కమిటీ చైర్మన్ రమేష్ కుమార్ అగర్వాల్, బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కన్వీనర్లు మనిష్ డ్రోలియా, రాజేష్ శ్రాఫ్, అవిరల్ బన్సాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అనిరుధ్ అగర్వాల్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ రమేష్ కుమార్ అగ్రవాల్, నిర్వాహక బృందం నుండి అవిరల్ బన్సాల్, మనిష్ డోలారియా, రాహుల్ గోయల్, రోహిత్ జైన్, నిర్మల్ అగ్రవాల్, ముఖేశ్ కుమార్ అగ్రవాల్ తదితరులు హాజరయ్యారు.

## రసవత్తరంగా సాగిన రాజీవ్ గృహకల్ప కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు

- ఎన్నికలలో విజయం సాధించిన ధర్మారపు అంజయ్య ప్యానల్
- నీటి సమస్యే ప్రధాన కారణంగా ఎన్నికలతో మార్పు కోరుకుంటున్న గృహకల్ప వాసులు









**జగద్గిరిగుట్ట సెప్టెంబర్ 15, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం అత్యంత పారదర్శకంగా జరిగాయి. గృహకల్ప కాలనీ వాసులంతా ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో ధర్మారపు అంజయ్య ఆధ్వర్యంలోని నూతన ప్యానెల్ విజయం సాధించింది. కాలనీలోని అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఆసక్తిగా ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు ఎన్నడూ లేని విధంగా ఈసారి ఓటింగ్ శాతం అధికంగా నమోదయింది. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఓటింగ్ జరిగింది. మొత్తం 1070 ఓట్లు నమోదు కాగా అధ్యక్ష బరిలో ఉన్న ధర్మారం అంజయ్యకు 73 కోట్ల ఆదిత్యంతో గెలుపొందారు, గార్లపాటి ప్రభాకర్ కు 300, తల్లోజు శ్రీనివాస్ చారి కి 196, యువరాజ్ కు 130, నోటాకు 70 ఓట్లు వచ్చాయి. అలాగే ప్రధాన కార్యదర్శి అభ్యర్థి ముచ్చింతల భూపతిరెడ్డి 36 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పారిశర్ల లక్ష్మణరావు కు 349, గూడ వెంకట్ కు 190, మోత్కూరి అరుణ్ కుమార్ కు 76, నోటాకు 69 ఓట్లు వచ్చాయి, రాజీవ్ గృహకల్ప ఎన్నికల స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను వెల్లడించారు. ఎన్నికలలో మెజారిటీ వచ్చిన అభ్యర్థులను స్టీరింగ్ కమిటీ వారు అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన ధర్మారపు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముచ్చింతల భూపతి రెడ్డిలు మాట్లాడుతూ... "తమపై నమ్మకంతో ఓటువేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కాలనీ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని. ప్రధానంగా త్రాగు నీటి సమస్యని కాలనీని అందరికీ ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.



# వార్తా ప్రభ హైదరాబాద్

## 3 కె నమో యువ రన్ పోస్టర్" ఆవిష్కరించిన బి. జె.పి.నాయకులు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్రానికి నూతనంగా బీజేవైఎం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కుండే గణేష్ సోమవారం మర్యాదపూర్వకంగా రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ని,శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ని మసీదు బండ,కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కలిసి తెలంగాణ రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని,బీజేవైఎం పటిష్టత కోసం కృషిచేసి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాషాయం జెండా ఎగరవేసే విధంగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17, మరియు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా యువ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టనున్న నిషా ముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా 3కె నమో యువ రన్ పోస్టర్ ఆవిష్కరించారు. గంగాధర్ రెడ్డి మహిపాల్ రెడ్డి,రాధాకృష్ణ,ఎల్లేష్, దుర్గాప్రసాద్,కృష్ణంరాజు అనిల్ గౌడ్, స్రవంతి,లక్ష్మణ్,డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ప్రతినిధుల సహకారం తో ప్రభుత్వ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దుదాం.



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోగల ప్రభుత్వ పాఠశాలని సందర్శించడం జరిగింది. ఎప్పటినుంచో వివాదాస్పదంగా ఉన్నటువంటి పాఠశాల ప్రహరీ గోడ గురించి చర్చించడం జరిగింది.దీనికి సంబంధించిన వ్యక్తులతో చర్చలు జరపడం జరిగింది.వారు దీనికి సానుకూలంగా స్పందించినారు. అతి త్వరలో పాఠశాల యొక్క ఇబ్బందులు తొలిగిపోయి ఈ స్కూల్ ని కూడా మదినగూడ ప్రభుత్వ పాఠశాల లాగా స్థానికంగా ఉన్నటువంటి సాఫ్ట్వేర్ కంపెనీల మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో అద్భుతంగా తీర్చిదిద్దాలని చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్,యువ నాయకులు ధాత్రి గౌడ్,పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాప్రా న్యూ గాంధీనగర్ కాలనీ నూతన అధ్యక్షులుగా గుండె నరేష్ ఎన్నిక





**కాప్రా, న్యూ గాంధీనగర్, సెప్టెంబర్ 15:(వార్తా ప్రభ)**కాప్రా డివిజన్ న్యూ గాంధీనగర్ కాలనీలో ఆదివారం రోజున కమ్యూనిటీ హాల్ లో కాలనీ అధ్యక్షుల ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి పోటీదారులుగా గుండె నరేష్, మరియు నర్సింలు పోటీ చేయగా కాలనీవాసులు తమ ఓటింగ్ ద్వారా నూతన కాలనీ అధ్యక్షులుగా గుండె నరేష్ ను ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్, న్యూ గాంధీనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుండె నరేష్ మాట్లాడుతూ కాలనీ వాసులు ఈ ఎన్నికల్లో పాల్గొని మీ అమూల్యమైన ఓటుతో నాపై చూపిన విశ్వాసానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఈ విజయం నా ఒక్కరిది కాదు, మనందరి విజయం అని కొనియాడారు. కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, నర్సింగరావు, తిరుపతి గౌడ్, ఆంజనేయులు, రాము, పెద్దరాజు, మరియు మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నేత కర్ర శ్రీహరికి చల్మెడ నివాళులు

**వేములవాడ, సెప్టెంబర్ 15: :(వార్తా ప్రభ)** బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. సోమవారం కర్ర శ్రీహరి స్వగ్రామమైన శనిగరంకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వెళ్ళి వారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి నివాళులర్పించారు.

# ఎడిటోరియల్

## అమెరికా ఆర్థిక సంక్షోభం

### ప్రపంచానికి సవాళ్లు, భారత్‌కు అవకాశాలు

అమెరికా ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితులు కొంత ఆందోళన కలిగిస్తున్నాయి. పెరిగిపోతున్న అప్పులు, అధిక వడ్డీ రేట్లు, అదుపు తప్పిన ద్రవ్యోల్బణం.. ఇవన్నీ కలిసి ఒక సంభావ్య సంక్షోభానికి దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ పరిస్థితి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో, భారత్ దీనిని ఎలా ఎదుర్కోగలదో విశ్లేషిద్దాం. లిప్రస్తుత ఆర్థిక సవాళ్లు అమెరికా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య దాని పెరుగుతున్న అప్పులు , ప్రభుత్వ ఖర్చులు , తక్కువ ఆదాయం మధ్య ఉన్న వ్యత్యాసం. గత కొన్ని సంవత్సరాలలో ఫెడరల్ రిజర్వ్ ఆర్థిక వ్యవస్థను నడిపించడానికి భారీగా డబ్బును ముద్రించింది, దీని వల్ల ద్రవ్యోల్బణం పెరిగింది. ఇప్పుడు ఆ పద్ధతులు పనిచేయడం లేదు. ఈ లోపాలను సరిచేయకపోతే అమెరికా ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక సమస్యలు మరింత పెరిగి, ప్రపంచ మార్కెట్‌పై ప్రభావం చూపవచ్చు. అమెరికా ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అమెరికాలో ఏదైనా ఆర్థిక సంక్షోభం వస్తే, దాని ప్రభావం ప్రపంచం మొత్తం మీద పడుతుంది. ముఖ్యంగా గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లు అస్థిరంగా మారవచ్చు, పెట్టుబడులు వెనక్కి వెళ్ళవచ్చు. అంతర్జాతీయ వ్యాపారం మందగించవచ్చు. ఇతర దేశాల కరెన్సీల విలువ పడిపోవచ్చు. ప్రభుత్వాలు అప్పుల భారం కింద నలిగిపోవచ్చు.ఎగుమతులు తగ్గుతాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడితే, అక్కడి ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. దీని వల్ల భారత్ నుంచి అమెరికాకు ఎగుమతులు తగ్గుతాయి. విదేశీ పెట్టుబడుల తగ్గుతాయి. అంతర్జాతీయ ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడుల వైపు వెళ్ళే అవకాశం ఉంది. దీని వల్ల భారత మార్కెట్లోకి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు , పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తగ్గుతాయి. రూపాయిపై ఒత్తిడి పెరుగుతంది. అమెరికా డాలర్ బలోపేతం అయితే, రూపాయి విలువ మరింత తగ్గే అవకాశం ఉంది. దీని వల్ల దిగుమతులు ఖరీదవుతాయి. వృద్ధి సాధించాలి. భారత్ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా, వేగంగా పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణాలు దేశీయ డిమాండ్, మౌలిక వసతుల నిర్మాణం.. యువ జనాభా. విదేశీ మార్కెట్లు ఒత్తిడిలో ఉన్నప్పుడు, ఈ అంశాలు భారత్‌ను బలోపేతం చేస్తాయి. ఆత్మనిర్భర భారత్ తో అవకాశాలు పెరుగుతున్నాయి. దేశీయ పరిశ్రమలు బలోపేతం కావడంతో, విదేశీ మార్కెట్లపై ఆధారపడటం తగ్గుతుంది. ఇది సంక్షోభ సమయంలో మనకు రక్షణ కవచంలా పనిచేస్తుంది.పెట్టుబడులకు ఆకర్షించాలి. ఇతర దేశాలు అస్థిరంగా మారినప్పుడు, భారత్ ఒక సురక్షితమైన పెట్టుబడి గమ్యస్థానంగా మారే అవకాశం ఉంది.

## అతిసార నివారణకు హౌస్ హెూల్డ్ హైజిన్ కిట్ ( ఇంటి పరిశుభ్రత కిట్ )



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశా ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కొత్త రాజరాజేశ్వరి పేటలో నివసిస్తున్న ప్రజలకు అతిసారా నివారణకు ఇంటి పరిశుభ్రత కిట్లు పంపిణీ చేశారు.ఇంటి పరిశుభ్రత కిట్ లో భాగంగా లిక్విడ్ హ్యాండ్ వాష్, సబ్బులు, నాప్కిన్స్, ఫినాయిల్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కొత్త రాజరాజేశ్వరి పేటలో నివసిస్తున్న ప్రజలకు పంచిపెట్టి వారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పదివేల ఇంటి పరిశుభ్రత కిట్లను ఆదివారం నాడు పంపిణీ చేశారు. కేవలం పంపిణీ చేయడమే కాకుండా ఆహారం తినక ముందు తినిన తర్వాత హ్యాండ్ వాష్ తో చేతులు పరిశుభ్రంగా కడగాలని, క్రిములు సోకకుండా ప్రతిరోజు రెండు పూట్ల స్నానం చేయాలని, ఇంటిని, మరుగుదొడ్లను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఒకవేళ డిహైడ్రేషన్ అయిన వెంటనే ఓఆర్ఎస్ నీరు తాగాలని వారికి అతిసారా నివారణ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు సచివాలయం స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బంది.

## స్వయం సహాయ సంఘాల బలోపేతమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ లోని స్వయం సహాయ సంఘ సభ్యుల అభ్యున్నతికి ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను గురించి తెలియజేస్తూ వారిని మరింత ప్రోత్సహించేలా అవగాహన కల్పిస్తున్నారు .కేదారేశ్వర పేట ఫ్రూట్ మార్కెట్, ప్రాంతంలోని వీ ఎం సీ కళ్యాణ మండపంలో సోమవారం ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి వారి ఆర్థిక స్వావలంబన కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ కుమార్, అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.. పొదుపు సంఘాల సభ్యులు ఎవరూ కూడా ఎవరికి ఒక రూపాయి కూడా లంచం ఇవ్వనవసరం లేకుండా పనిచేయించుకోవాలన్నారు.ఎవరైనా బలవంతపు వాసులకు పాల్పడితే ఎన్డీఏ కార్యాలయంలో తెలియపరచాలని కోరారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా, శ్రీ లక్ష్మి, మోహన లక్ష్మీ , పర్వీన్ , సుజనా మిత్రా కోఆర్డినేటర్ ప్రసన్న లక్ష్మి ఆర్పీ లక్ష్మీ , సీ ఓ విజయ భవాని తదితరులు పాల్గొన్నారు ..

# సి ఎమ్ చంద్రబాబు నాయుడు సారూ మాగోడు వినరూ.....

**● ఈ ఏడాదైనా దసరా కానుకగా పోలీసుల సంక్షేమ పథకాలు అమలు చెయ్యండి మహా ప్రభో ● ఆటోవాలాలకు అక్టోబర్ 1 నుండే మీరు దసరా కనుకగా రూ 435 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించారు ● ప్రభుత్వం మారినా మారని పోలీసుల తలరాతలు ● పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవులు, టీ ఏ డీ ఏ లు నగదును విడుదల చేయండి ● రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది పోలీసుల గోడును పట్టించుకోండంటూ పోలీసుల వేడుకోలు**

యేమినేని వెంకట రమణ

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎండనకా వాననకా చలిపులి కోరల్లో తప్పనిసరి విధుల వల్ల వారాంతపు సెలవులు అమలునోచుకోలేదు. తమకు చట్ట ప్రకారం రావాల్సిన పథకాలు అమలు లేదు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు గోడు పట్టించుకోండి మహాశయా అంటూ పోలీసులు వేధనాభరిత అభ్యర్థన పట్టించుకుని సారికూడాపోలీసులు గోడు అరణ్య రోధన కాకుండా ఈ దసరా పండుగ సందర్భంగా దసరా కానుకగా పాత బకాయిలు విడుదల చేయాలని పోలీసులు కోరుతున్నారు.కనీసం ఆటో వాలాలకు ఇచ్చిన ప్రాధాన్యత మాక్కూడా సి ఎమ్ ఇవ్వాలని పోలీసులు వేడుకొంటున్నారు.ముఖ్యమంత్రి రాకపోకల బందోబస్తు, డిప్యూటీ సీఎం వస్తుంటేపోలీసుల పరుగులే...... న్యాయమూర్తుల రాకపోకల ట్రాఫిక్ క్లియరెన్స్..... అంబులెన్స్ కి అడ్డంకులు తొలిగింపు.. ఇలా రోడ్డుపైనిరంతరం పరుగులు... గొడవలు, దొమ్మిలు, రాజకీయ రణరంగాలు,రౌడీ మూకల ఆగడాలు అణగారింపు చర్యలు ఇలా జనజీవనంలోఎవ్వరికీ పట్టని భాధ్యతలు నిర్వహించే పోలీసుల వెతలు పట్లపాలకులు దృష్టి సారించక పోవడం విడ్డురమే......ఓ రాజకీయ పార్టీ అధినేత వారాంతపు శలవులు ఆశ కలిగించడం. అమలు మాత్రంఆటకెక్కించడం, మరో రాజకీయ కూటమి మిమ్మల్ని చంకలో బిడ్డలాచూసుకొంటామని ఆకాశంలో చంద్రుడ్ని అద్దంలో చూపించినచందంగా వ్యవహరించడం పాపం పోలీసులు ఆశలు చావక ఎదురుచూడ్డం అలవాటుగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయే ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత గతంలో కడప జిల్లా కు చెందిన హెడ్ కానిస్టేబుల్ దేవేంద్రారెడ్డి సీఎం సార్ కి డిప్యూటీసీఎం కి లోకేష్ కి వాట్సాప్ వేదికగా వదిలిన వినతిపత్ర బాణంపాలకుల గుండెల్లో గుచ్చు కొంది. ఫలితంగా తొలివిడత గా పోలీసులకు రూ 360 కోట్లు విడుదల చేశారు. పంట చేలో పరిగ ఏరుకొన్నట్టుగా ఉంది ఆ చర్య...... గవర్నమెంట్ వచ్చి ఇప్పటికీ 15 నెలలు అయినది మేము ఎంతగానో ఎదురు చూస్తున్నాపాత బకాయిలు అనగా ఎస్ ఎల్ ఎస్, గాని, ఏ ఎస్ ఎల్ ఎస్ గాని,టి ఏ లు గాని,డి ఏ లు గానీ ఐఆర్ గానీ జిపిఎఫ్ లోన్ గాని ఏ పి జిఎల్ ఐ లోను గాని, ఎరియర్స్ గాని ఏవైనా ఈ గవర్నమెంట్ వస్తేకానీ 15 నెలలు అయిపోతున్నా కూడా



ఇంతవరకు వీటిలో ఏ ఒక్కటి కూడా మాకు అందలేదు ఎందుకు సార్ మా మీద చిన్న చూపు.....సాక్షాత్తు సీఎం గారే త్వరలో పోలీసులకు అందరికంటే ముందుగాక్లియర్ చేస్తా అన్న మాటలు అమలు చేయాలని వారు కోరుతున్నారు. కానీ ఇంతవరకు చేయలేదు మేము ఈరోజుపడతాయి రేపు పడతాయి అని ఎదురు చూస్తూ చాలా ఆవేదనకు గురువుతున్నాం సార్ నాలాంటి మధ్యతరగతి పోలీసులు చాలా మందిబాధపడుతున్నారు సార్. కనీసం ఈ దసరా కైనా మాకు చట్టప్రకారం రావాల్సిన నగదు పడతాయి అని ఎదురు చూశాం సార్ అంటూ పోలీసులు ఎదురు చూస్తున్నారు.కనీసం మా అవసరాలకు మా జీతం నుండి రికవరీ చేసుకున్న ఏ పిజి ఎల్ ఐ గాని,జి పి ఎఫ్ నుండి లోను పెట్టుకుంటే అదికూడా మాకు న్యాయం జరుగుతుంది అని అందరం ఎదురు చూస్తున్నాం...ఇలాంటివి పెండింగ్ పెడితే మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి..... ఇప్పటికే అప్పులపాలయ్యాం సార్. అసోసియేషన్ వాళ్లు మూడు నెలలకు ఒకసారి వస్తారు. ఒక రిప్రెజెంటేషన్ ఇచ్చాము సానుకూలంగా స్పందించారని చెప్పి ఒక వీడియో పెట్టి మీడియా ముందు వస్తారు. మళ్ళీ కనపడరు. మళ్లీ కొద్ది రోజుల తర్వాత ఒక రిప్రెజెంటేషన్ పట్టుకొని మళ్లీ సేమ్ డైలాగు చెబుతూ సానుకూలంగా స్పందించారు. త్వరలో వస్తాయి మీకు అని అంటారు వెళ్ళిపోతారు. కానీ ఏ ఒక్కటి కూడా ఇంతవరకు మాబ్యాంకు ఖాతాల్లో పడలేదు. మేము ఎవరిని అడగాలి మా బాధ ఎవరికిచెప్పుకోవాలి. మీరే చెప్పాలి బాధతో మీ పోలీసులు వేడుకోలు తో నైనా పాలకులకు మేలుకొలుపుజరుగుతుందని ఆశిద్దాం.

### ఇంతమంది ముస్లింల మనోభావాల్లోని వ్యతిరేకతను కాదని

# ముసాఫిర్ ఖానాను ప్రైవేట్ పరం చేస్తే కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లే

**వైసీపీ 54వ డివిజన్ నాయకులు బాషి ఘాటు విమర్శ**



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 15: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎంతో మంది ముస్లింల మనోభావాలు, వ్యతిరేకతను కాదని షాజహూర్ ముసాఫిర్ ఖానా ను లీజు పేరిట ప్రైవేట్ పరం చేస్తే కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లేనని వైసిపి 54 డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ హసన్ భాష (బాషి) ఆగ్రహం వ్యక్తం చేశారు. వించిపేటలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముసాఫిర్ ఖానాను ప్రైవేటుపరం చేసే ఆలోచనను కూటమి ప్రభుత్వం వెంటనే విరమించాలని, లీజు నోటీసును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం సో కాల్డ్ నాయకుడు ఫతావుల్లాకు వైసిపి నాయకులను విమర్శించే అర్హత లేదని ఘాటుగా ధజమెత్తారు. వైసిపి నాయకులను వెధవలు అన్న ఫతావుల్లా సన్నాసి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ముసాఫిర్ ఖానాకు 15 కోట్లు కేటాయిస్తే దాన్లో 10 కోట్ల రూపాయలు టిడిపి నాయకులు తినేసి కేవలం 5కోట్లతో ముసాఫిర్ ఖానా కట్టి ఓపెన్ చేయలేదని విమర్శించారు. దాంతో తమ నాయకులు వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆ విషయాన్ని నాటి ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లి జగన్ చేతుల మీదుగా మూసాఫిర్ ఖానానీ ప్రారంభింప చేశారని గుర్తు చేశారు. ఆనాడు ముసాఫిర్ ఖానా మెయింటినెన్స్ కోసం పూల డెకరేషన్, సామాన్లకు టెండర్లు పిలిస్తే ఆ సాకు చూపించి నేటి కూటమి నాయకులు ముసాఫిర్ ఖానా బిల్డింగ్ మొత్తాన్ని ప్రైవేటుపరం చేయాలని, తద్వారా దోచుకోవాలని చూస్తున్నారని భాషి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వందేళ్ళ క్రితం షా జహూర్ కుటుంబం వారు పేద ముస్లిం ప్రజలకు అండదండగా నిలవాలనే ఉద్దేశంతో 1500 గజాల ముసాఫర్ ఖానా స్థలాన్ని ఇవ్వగా వక్ఫ్ బోర్డ్ వారు గతంలో పేద ముస్లింల కుటుంబాలు వివాహాలకు తక్కువ రేటుతోనే ముసాఫిర్ ఖానాను ఇచ్చేవారని, రంజాన్ కు పేదలకు జకాత్ ఇచ్చేవారని బాషి వివరించారు. అయితే కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముసాఫిర్ ఖానా ను ప్రైవేట్ వ్యక్తులకు లీజు పేరిట బిల్డింగ్ మొత్తాన్ని ఇవ్వడం ద్వారా సామాన్య, పేద ముస్లింలకు ముసాఫిర్ ఖానా అందుబాటులో లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తుందని భాషి ధ్వజమెత్తారు. ప్రైవేట్ వ్యక్తులకు లీజు కు ఇస్తే పేద ముస్లింలు తమ పిల్లల పెళ్లిళ్లు ఎలా చేసుకోవాలని ప్రశ్నించారు. ముసాఫిర్ ఖానా కమిటీ ద్వారా పేదలకు అతి తక్కువ ధరకే మూసాఫిర్ ఖానా కళ్యాణ మండపాన్ని అద్దెకిచ్చేలా చర్యలు తీసుకోవాలని బాషి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో ఘనంగా ఇంజినీర్స్ డే 2025



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, నున్న లో ఇంజినీర్స్ డే 2025 వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమ ఆరంభంలో భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా. పి.ఎస్. శ్రీనివాస్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితంలోని కొన్ని విశేష సంఘటనలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కె. రామారావు, ఐ ఆర్ ఎస్ ఈ , డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ, ముఖ్య అతిథిగా ఎన్. సురేష్, సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,ఏ పి టీ –అన్టైన్, టి సి ఎస్ విచ్చేశారు. వీరిని డా. పి.ఎస్. శ్రీనివాస్, ప్రిన్సిపాల్, ఎన్. సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి, ప్రొఫెసర్ కిశోర్ రెడ్డి వేదికపైకి ఆహ్వానించారు.తన ప్రసంగంలో కె. రామారావు గ్రామీణ నేపథ్యం నుంచి ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షను సాధించి,



రైల్వే సేవల్లో స్థిరపడిన తన ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడంలో క్రమశిక్షణ, పట్టుదల ఎంత ముఖ్యమో వివరించారు. ఇంజనీరింగ్ మరియు డిప్లొమా విద్యార్థులకు ఉపయోగకరమైన కొన్ని సూచనలు అందించారు.తరువాత ముఖ్య అతిథి శ్రీ ఎన్. సురేష్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రసంగిస్తూ, ప్రతి ఇంజనీరింగ్ విభాగంలో నైపుణ్యం సంపాదించుకోవడంపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచిం చారు. భారతీయ ఇంజనీర్లు కనిపెట్టి ప్రపంచానికి అందించిన ప్రాముఖ్యమైన ఆవిష్కరణలు –ఐ సి చిప్, హాట్ మెయిల్, యు ఎస్ బీ వంటి వాటిని ప్రస్తావించారు. అంతర్జాతీయ సంస్థల్లో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజాలకు భారతీయులు సీ ఈ ఓ లుగా ఉండటం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి అని అన్నారు, ఐ టీ రంగంలో ముఖ్యంగా అంత్రప్రెన్యూర్స్ గా ఎదగాలి అని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటింగ్ విస్తృతంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అంతర్జాతీయ ఆవిష్కరణలకు భారతీయతను మరింతగా జోడించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఇన్నోవేషన్ క్విజ్, ఐడియా–థాన్, ప్రాజెక్ట్ థాన్, పోస్టర్ పోటీలలో విజేతలతో పాటు, అకాడెమిక్ టాపర్స్ కు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కళాశాల యాజమాన్యం తరపున అతిథులను సత్కరించారు.కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, వివిధ ఇంజనీరింగ్ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, ఇన్నోవేషన్ క్లబ్, కోడింగ్ క్లబ్ సమన్వయకర్తలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నాదెండ్ల మండల తెలుగు యువత అధ్యక్షులుగా నాతాని అంజిబాబు ఏకగ్రీవంగా ఎన్నిక



**విజయవాడ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులుగా నాతాని అంజిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో జరిగిన తెదేపా నాయకులు, కార్యకర్తల సమావేశంలో అంజిబాబు ని తెలుగు యువత అధ్యక్షులు గా ఎన్నుకొని ఆ తరువాత ఆయన్ని స్థానిక నాయకులు అభినందించారు. కాగా తనపై నమ్మకంతో తనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్న పెద్దలకు కార్యకర్తలకు అంజిబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు, తన సహచర నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ మరింత బలోపేతం చేసేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తానని అంజిబాబు తెలిపారు. అలాగే నూతనంగా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన అంజిబాబు కి కనపర్రు గ్రామ తెలుగు యువత ,గ్రామస్తులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## దసరా ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు సన్నిద్ధంగా ఉండాలి

**దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతిష్టాత్మకంగా జరుగబోయే ఇంద్రకీలాద్రి శ్రీ కనక దుర్గ అమ్మవారి



దసరా ఉత్సవాలకు అన్ని విధాలా అధికారులు సన్నద్ధం అయి, భక్తుల సౌకర్యాల విషయం లో ఏకాభిప్రాయం కలిగి ఉండాలని దేవాదాయంశాఖ కమిషనర్. దసరా శరన్న వరాత్రుల ఏర్పాట్లను ఈరోజు ఉదయం పరిశీలించారు. ఈవో శీనా నాయక్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలన చేశారు. కనకదుర్గా నగర్, కొత్త లడ్డు పోటు, అన్నదానం భవనం తదితరములు కార్యనిర్వాహక ఇంజనీర్–1 కేవీఎస్ఆర్ కోటేశ్వర రావు, కార్యనిర్వాహక ఇంజనీర్–2 రాంబాబు, అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న పెనుగంచిప్రోలు దేవస్థానం ఈఈ ఎల్. రమ, ద్వారకా తిరుమల దేవస్థానం డి.వి. భాస్కర్ లతో పరిశీలించి, పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ రామచంద్ర మోహన్ మాట్లాడుతూ దేవస్థానం ఆవరణలో జరుగుతున్న పనుల్లో 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను అదనపు కార్యనిర్వాహక ఇంజనీర్ల సహకారంతో 48 గంటల్లోగా పూర్తి చేసి, ఫిట్నెస్ సర్టిఫికెట్లను సమర్పించాలని అధికారులను ఆదేశించానని పేర్కొన్నారు.కొండపైన, కొండ కింద దేవస్థానం ప్రాంగణాలను, అలాగే కనకదుర్గ నగర్, మహా మండపము ప్రాంతాలను విస్తృతంగా కమీషనర్ పరిశీలన చేశారు.నిర్దేశించిన సమయంలోగా మిగిలిన పనులను పూర్తి చేయాలని రామచంద్ర మోహన్ అధికారులకు సూచించారు. రాబోయే దసరా ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా రద్దీ నిర్వహణ, పారిశుద్ధ్యం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.దసరా ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా, భక్తులకు సంతృప్తికరంగా జరిగేలా చూడాలని, ఏర్పాట్లు లో రాజీ పడవద్దని, భక్తుల సంతృప్తి ప్రధానంగా ముందుకు సాగాలని కమిషనర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## దసరా ఉత్సవ మొబైల్ యాప్, చాట్ బాట్ ఆవిష్కరణ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా ఉత్సవాలు 2025 సందర్భంగా భక్తులకు మార్గదర్శకత్వం చేసే దసరా ఉత్సవ మొబైల్ యాప్, చాట్ బాట్ లను సోమవారం ఉదయం దేవదాయ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఆలయ ఈవో వి. కె. శీనా నాయక్ ఆవిష్కరించారు.అమరావతి సాఫ్ట్ వేర్ ఇన్నోషన్స్ ప్రవేట్ లిమిటెడ్ రూపొందించిన ఈ సాంకేతిక సదుపాయాలు భక్తులకు ఉపయోగపడతాయాని కమిషనర్ ఆకాంక్షించారు. ప్లే స్టోర్, యాప్ స్టోర్ లో దసరా 2025 పేరుతో యాప్ అందుబాటులో ఉందని, 9441820717 నెంబర్ తో చాట్ బాట్ అందుబాటులో ఉందని, అమ్మ అని మెసేజ్ సెండ్ చేస్తే సమాచారం వస్తుందని ఆవిష్కర్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమరావతి సాఫ్ట్ వేర్ ఇన్నోషన్స్ ప్రవేట్ లిమిటెడ్ చైర్మన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమలో డయేరియాపై ప్రజలకు అవగాహన ర్యాలీ

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ లోని 56 వ డివిజన్,34 వ డివిజన్ పరిధిలోపాత రాజరాజేశ్వరి పేట, జేపీ అపార్ట్మెంట్స్ , అల్లు అప్పలనాయుడు నగర్, సాయిబాబా గుడి సెంటర్, కేదారేశ్వరపేట, ఖుద్దూస్ నగర్, తదితర ప్రాంతాల్లో ఆదివారం డయేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఎన్డీఏ కూటమినేతలు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, సుజనామిత్ర కోఆర్డినేటర్లతో కలిసి ఆయా డివిజన్ల పరిధిలో పర్యటిస్తూ డయేరియాపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాచి వడపోసిన నీటిని మాత్రమే త్రాగవలెనని మరియు భోజనం చేసేముందు చేతులను శుభ్రంగా





కడుగు కోవాలని వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఇంటిదగ్గర ప్రదేశములను పరిశుభ్రముగా ఉంచుకొనవలెనని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో ఉన్న , రోడ్ల పక్కన తినుబండారాలను తినకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డయేరియా లక్షణాలు కొనసాగితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని కోరారు..మరో ప్రక్కన 22 డివిజన్ల లోని సుజనా మిత్రా కోఆర్డినేటర్లు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ డయేరియాపై అవగాహన కల్పిస్తున్నారు..ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు దనేకుల వెంకట సుబ్బారావు, నున్న కృష్ణ, రౌతు వాసు, రుద్రపాటి వెంకటేష్, ఆకుల శంకర్, అద్దూరి కొండలరావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు బీ లక్ష్మీ ప్రసన్న, పీ జయంత్,దొడ్ల రాజా, సప్పా శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, దుర్గారెడ్డి, అయ్యప్ప ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ ( బాబీ)తదితరులు పాల్గొన్నారు.

# మూత్ర సంబంధ వ్యాధులపై పరిశోధనలకు ఐఎంఏతో ఇప్టిటీ సంస్థ ఒప్పందం

**రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జి .నందకిషోర్ వెల్లడి.**




**గుంటూరు టౌన్ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజారోగ్య పరిరక్షణలో దీర్ఘకాల మూత్ర వ్యాధులు ముఖ్యంగా దీర్ఘకాల యూరిన్ ఇన్ఫెక్షన్లు చాలామందిలో ప్రధాన ఆరోగ్య సమస్యగా మించాయని ,ప్రస్తుతం వైద్యులు ఇస్తున్న చికిత్స విధానాలు ,వాలా యాంటీబయాటిక్స్ పూర్తిగా ఇన్ఫెక్షన్ లను నిరోధించడం లేదని, అందువల్ల తరచూ యూరిన్ ఇన్ఫెక్షన్లకు గురయ్యే వారి సంఖ్య పెరిగిపోతుందని.... ఈ నేపథ్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ ,యూఎస్ సంస్థ అయిన ఇప్టిటి రీసెర్చ్ సెంటర్తో పరిశోధనలకు అంగీకార%శ% కుదుర్చుకున్నట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ తెలిపారు. .ఈ మేరకు సోమవారం ఉదయం ఆ సంస్థ ప్రతినిధులతో జీఎంఎ హాల్లో అంగీకార ఒప్పంద పత్రాలపై ఇరువురు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 300 మంది దీర్ఘకాల యూరిన్ ఇన్ఫెక్షన్ గల వారి నుండి యూరిన్ నమూనాలను సేకరించి అత్యంత ఖరీదైన అతి సూక్ష్మస్థాయి పరీక్షలైన మాలిక్యులర్ -పిసిఆర్ పరీక్షలు, వివిధ మందుల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ సంబంధ పరీక్షలు నిర్వహిస్తామన్నారు .ఆ పరిశోధనలో ఏ యాంటీబయాటిక్స్ ఇన్ఫెక్షన్లను పూర్తిగా నియంత్రిస్తుందో తెలుస్తుందన్నారు. దీనివల్ల ప్రజలకు ఆరోగ్య నష్టం ,ఆర్థిక నష్టం చాలావరకు తగ్గిపోతాయన్నారు. .రాష్ట్ర వ్యాప్తంగా ఐఎంఏ వైద్యులు ఈ పరిశోధనలకు సహకరించాలని డాక్టర్ జి. నందకిషోర్ విజ్ఞప్తి చేశారు. ఇప్టిటి రీసెర్చ్ సెంటర్ సీఈవో డాక్టర్ సందీప్ నారెండ్ల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఒక వ్యక్తిగా స్వరాష్ట్ర అభిమానంతో అత్యాధునిక వైద్య పరీక్షలు ,పరిశోధనలు మన రాష్ట్ర ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు .రాష్ట్ర ప్రజలలో గుర్తిస్తున్న వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు ఐఎంఏ వైద్యులు, పరిశోధన సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న క్లినికల్ ఇన్ఫెక్షస్ డిసీజెస్ సొసైటీ (సీఐడీస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ తమ సంస్థ తరపున ఈ పరిశోధనలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ, ఐఎంఏఆర్ కమిటీ చైర్మన్ డాక్టర్ పి .ఎస్ .శర్మ ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి .సేవ కుమార్, ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, కార్యదర్శి డాక్టర్ బి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గాడెల్లి డేవిడ్ శామ్యూల్ ఎన్నిక.

**డేవిడ్ శామ్యూల్ కు ప్రముఖుల అభినందనలు.**



**మచిలీపట్నం సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గాడెల్లి డేవిడ్ శామ్యూల్ ఎన్నికయ్యారు. ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటిస్తూ వైయస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని, ఆయన కుమారుడు కృష్ణమూర్తి సంయుక్తంగా ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక పార్టీ ఆఫీస్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ, మండల, జిల్లా స్థాయి వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి గాడెల్లి డేవిడ్ శామ్యూల్ ఎంతో కృషి చేశాడని ఆయన సేవలను గుర్తించి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవి తో సత్కరించారని మాజీ ఎమ్మెల్యే పేర్ని కృష్ణమూర్తి అన్నారు. తన నియామకంపై స్పందించిన గాడెల్లి డేవిడ్ శామ్యూల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవికి సహకరించిన మాజీ మంత్రి పేర్ని నాని, పేర్ని కృష్ణమూర్తి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపాడు. వైయస్సార్సీపి నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ అభివృద్ధి కోసం, ముఖ్యంగా పేద, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరింత పాటు పడతానని అన్నారు.

## కార్మిక నాయకుడు మోహన్ రావుకు కార్మిక రత్న అవార్డు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):** ఏపీ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్129) రాష్ట్ర అధ్యక్షులు మోదుగు మోహన్ రావు కార్మిక రత్న అవార్డు లభించింది. సోమవారం నాడు విజయవాడ అక్కినేని నాగేశ్వరరావు ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మదర్ సర్వీసెస్ సొసైటీ స్వచ్ఛంద సేవా ఈ అవార్డు ను ప్రధానం చేసింది. సంస్థ మూడవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాలలో స్వచ్ఛందంగా సేవ చేస్తున్న వారిని గుర్తించి అవార్డ్స్ ప్రధానం చేశారు. ప్రధానం చేయడం జరిగినది. మదర్ సర్వీస్ సొసైటీ గౌరవ అధ్యక్షులుగా, ఏపీ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్129 రాష్ట్ర అధ్యక్షులు మోదుగు మోహన్ రావు అందించిన సేవలు గాను ఈ అవార్డు ప్రధానం చేశారు. సినిమా నటి కుమారి రజిత, మదర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాది ప్రసాద్ రావు చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావు గారు మాట్లాడుతూ ఈ మదర్ సర్వీస్ సొసైటీ ముందు ముందు జాతీయస్థాయిలో సేవా కార్యక్రమాలతో ఎంతోమంది పేదలకు అండగా ఉంటుందని అన్నారు. తమను ప్రోత్సహిస్తున్న మదర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాది ప్రసాద్ రావు ధన్యవాదాలు తెలిపారు.

## తల్లి హితబోధ



గర్వానికి ఫలితము
పరికింపగ పతనము
కల్గియున్న వినయము
దక్కునోయ్! గౌరవము
స్వయం కృషి ఆభరణము
జీవితాన అందము
అలవడితే మాత్రము
భవితే బంగారము
వదిలితే బద్ధకము

అభివృద్ధే సాధ్యము
కష్టపడితే గనుక
జీవితాన విజయము
మేలు దృఢ సంకల్పము
మనోసిద్ధి కారకము
నిరంతర సాధనే
గెలుపుకు సోపానము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## కృష్ణా వర్సిటీ లో ఇంజనీర్స్ డే వేడుకలు



**మచిలీపట్నం సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విశ్వవిద్యాలయంలఇంజనీరింగ్ కళాశాలలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్యాంపస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. విజయ్ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష మాట్లాడుతూ ప్రఖ్యాత సివిల్ ఇంజనీర్ గా దేశవ్యాప్తంగా ప్రముఖ నదుల మీద ఆయన కట్టించిన ఆనకట్టలే ప్రాతిపదికగా కాకుండా హైదరాబాదు మహా నగరాన్ని వరదల నుండి రక్షించడంలోనూ,విశాఖపట్నం సముద్రతీరాన్ని కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడంలో ఆయన విశేష కృషి చేశారన్నారు... ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వర్సిటీ చీఫ్ ఇంజనీర్ జి. నాగేశ్వరరావు ను ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన విశేష సేవలను విద్యార్థులకు విశదీకరించారు..భారతదేశపు ప్రతిష్ఠాత్మక ఇంజనీరుగా, రాజనీతిజ్ఞుడిగా తదనంతర కాలంలో మైసూరు మహారాజా సంస్థానాధీశపు దివానుగా ఆయన అందించిన సేవలను కీర్తించారు... తదుపరి ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వైకే సుందర కృష్ణ మాట్లాడుతూ అతి సామాన్య స్థాయి నుంచి అసామాన్య స్థాయికి ఎదిగి మన దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న పొందడంలో విశ్వేశ్వరయ్య చేసిన కృషి, పట్టుదలే కారణమని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుంటే భావితరం కూడా అద్భుతాలు సృష్టించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్ ఎస్సీ రెసిడెన్షియల్ ను తనిఖీ

***విద్యార్థులపై ప్రతి ఒక్కరూ నిఘా ఉంచాలని***
***సూచన..చేజర్ల తహసీల్దారు బి.మురళి***





**చేజర్ల సెప్టెంబరు 15 (వార్తాప్రభ)** మండల కేంద్రంలో ఉన్న జిల్లా ఉన్నత పాఠశాల మరియు ఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్ లను చేజర్ల మండల తహసీల్దారు బి.మురళి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది.అక్కడ ఉన్న హాస్టల్ సిబ్బంది పనితీరును విద్యార్థుల వసతి సౌకర్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమయ్యే కనీస వసతులు అక్కడ సరిగా ఉన్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న తక్షణమే ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బందితో సంప్రదించాలని సూచించారు.విద్యార్థులు పడుకునే రూములను పరిశీలించారు.అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థులకు ప్రభుత్వం అందించే నాణ్యమైన భోజనం వడ్డించాలని త్రాగేందుకు మంచినీటిని విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు.సీజనల్ వ్యాధులు వస్తున్నందున విద్యార్థులపై నిఘా ఉంచాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు వసతి గృహ వార్డన్లకు సూచనలు చేశారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్సీ రెసిడెన్షియల్ వసతి గృహాలను పర్యవేక్షించడం జరిగినదని పేర్కొన్నారు.

## అక్రమాలు ప్రశ్నిస్తే ఎదురు దాడి చేస్తారా...?

**జోగి పై నోరు జారితే సహించేది లేదు**
**టిడిపి నాయకులపై మండిపడ్డ వైఎస్ఆర్సిపి**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):** టిడిపి నాయకులు చేస్తున్న బూడిద అక్రమాలపై ప్రశ్నిస్తే తమ నాయకుడు జోగి రమేష్ పై ఎదురుదాడి చేయటం దుర్మార్గమని, జోగి రమేష్ జోలికొస్తే సహించేది లేదని టిడిపి నాయకుల పై మండిపడ్డారు కొండపల్లి మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి నాయకులు. సోమవారం నాడు ఇబ్రహీంపట్నం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే, టిడిపి నాయకులు అక్రమంగా బూడిద నిలువలు ఏర్పాటు చేసి కోట్లు దోచుకుంటున్నారని అన్నారు.బూడిద కాంట్రాక్టు టిడిపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టి స్థానిక లారీ డ్రైవర్ల పైన కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. వాస్తవంగా స్థానిక లారీ డ్రైవర్లకు చిన్నాచిత ఓనర్లకు న్యాయం చేయాలనుకుంటే ఉద్యమం చేసేందుకు తమతో కలిసి రావాలని అన్నారు. అంతే గాని ఉద్యమం పేరుతో స్వలాభం చూసుకోవద్దని సూచించారు. బూడిద అక్రమాలు ప్రశ్నిస్తే తమ నాయకుడు జోగి రమేష్ పైన నోరు పారేసుకుంటున్నారని, టిడిపి నాయకులు సంస్కారంతో మాట్లాడాలని హిత బోధ చేశారు. స్థానికుడు, ప్రజల పక్షాన పోరాడుతున్న బీసీ నాయకుడు పై ఇస్తా రాజ్యాంగ మాట్లాడితే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. అసభ్య పదజాలాలు వాడితే సహించేది లేదని అంత కొంత సమాధానం చెప్పే దమ్ము వైసిపి కార్యకర్తలకు ఉందని అన్నారు. టిడిపి నాయకులకు నిబద్ధత ఉంటే వీటిపై నుండి రావాల్సిన బకాయిలపై పోరాడాలని, ఆ నిధులతో స్థానిక ప్రజల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. మరోసారి జోగి రమేష్ పై నోరు జారితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, మేడపాటి నాగిరెడ్డి, గుంజ శీను, శరభయ్య, రెంటపల్లి నాగరాజు, జయరాజు, రాజేష్, పచ్చిగొళ్ల పండు, సాంబశివరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## టైలర్స్ ని ఆదుకోండి అంటూ ఎమ్మార్వో కు వినతి



**నందిగామ సెప్టెంబర్ 15 ( వార్త ప్రభ)**మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జీలకు దర్జా లేదు..! రెడీమెడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్‌కు గిరాకీ తగ్గిందని, పరిస్థితి దయనీయంగా మారిందని దర్జీలు పేర్కొంటున్నారు.సోమవారం టైలర్స్ కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, టైలర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, కుట్టు మెషన్ ఇస్తాము అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో టైలర్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ టైలరింగ్ వృత్తినే జీవనోపాధిగా చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది పనిచేస్తున్నారు. చదువుకున్నా తగిన ఉపాధి దొరక్క ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొన్ని సంవత్సరాలుగా ఈ రంగం కుంటుబడింది. రెడీమేడ్ వస్త్రాల రాకతో పనులు లేక పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వం టైలరింగ్ కార్మికులకు ఆర్థిక సహాయం అందించింది. ప్రస్తుతం ఆ పథకాన్ని ప్రభుత్వం కొనసాగించటం లేదు. పనులు లేక ఇబ్బందులు పడుతున్న వీరికి ఎంతో కొంత ఆసరాగా ఉన్న ఈ పథకాన్ని ప్రభుత్వం కొనసాగించి టైలర్ను ఆదుకోవాలని టైలరింగ్ షాపుల్లోనూ ఇళ్ళ వద్ద టైలర్లుగా పనిచేస్తున్న వారికి రాష్ట్రప్రభుత్వం సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలని, గుర్తింపుకార్డులు ఇవ్వాలని, మిషన్ల కొనుగోలుకు ప్రభుత్వం లోన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మరియు విద్యార్థుల యూనిఫారం లను స్థానిక టైలర్ల తోనే కుట్టించాలని తమ ద్వారా ప్రభుత్వాని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఎమ్. తిరుమలదేవి, షేక్ కరీమా, బి. నాగలక్ష్మి, . సయ్యద్ గౌసియా, పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి. విద్యా సాగర్.



**మచిలీపట్నం సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాంతిభద్రతలను పరిరక్షించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో, మహిళల భద్రతను పెంచడంతో పాటు సైబర్ నేరాలను నియంత్రించడమే ప్రధాన లక్ష్యం అని కృష్ణా జిల్లా నూతన ఎస్పీ వి. విద్యాసాగర్ తెలిపారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టారు. వేద పండితుల మంత్రాల నడుమ ఆయన తన కార్యాలయంలోకి ప్రవేశించి తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరులతో ముఖాముఖి నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి , ఇతర మాదక ద్రవ్యాలను జిల్లాలోకి ప్రవేశించకుండా ఉక్కు పాదం మోపటానికి తన వంతు కృషి చేస్తానని,మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడంలో ప్రత్యేక పాత్రను పోషిస్తానన్నారు . ఆయన ఉద్యోగం వచ్చిన కొత్తలో అసిస్టెంట్ సూపరెడ్డెంట్ ఆఫ్ పోలీస్ గా గతంలో ఒరిస్సా, విశాఖపట్నం బోర్డర్లో పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. చిన్నారులు, వృద్ధులకు, మహిళలకు రక్షణ కల్పిస్తామని తెలిపారు. కాగా కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి. విద్యాసాగర్ సినిమా తరహా పోలీస్ వ్యవస్థను విలేకరులకు పరిచయం చేశాడు. చిన్నతనంలో పాఠాలు నేర్చుకునే సమయంలో పోలీసు వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుందో అదేవిధంగా ఉంటుందని తెలిపారు. ఉదాహరణకు పుస్తకాలలో రాసి ఉన్న పాఠాలలో రోడ్డుపై ఓ వ్యక్తి పర్సు పోగొట్టుకున్నాడు. అది నీకు దొరికితే ఏం చేస్తావు అనే తరహా ప్రశ్నకు , దొరికిన వ్యక్తి పోలీస్ స్టేషన్లో ఇస్తానని సమాధానం చెప్పినట్టుగా పోలీస్ వ్యవస్థను పరిచయం చేశారు. బదిలీపై వచ్చిన ఆయన ఎప్పటి వరకు విధులు నిర్వహిస్తారో స్పష్టంగా చెప్పకపోయినప్పటికీ జిల్లాలో ఉద్యోగం నిర్వహిస్తున్నంత కాలం విధుల పట్ల రాజీ పడనని స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా లో ఎస్పీగా పనిచేయల్సిన ఆయన ఎస్పీ అంటేనే కృష్ణాజిల్లా అని అభివర్ణించాడు.

## బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న వల్లభనేని బాలశౌరి .




**మచిలీపట్నం సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో సోమవారం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో వివిధ బ్యాంకర్ల చైర్మన్ ల సమావేశం లో పాల్గొన్న మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి. ఈ కార్యక్రమంకు విచ్చేసిన ఎంపీకు స్వాగతం పలికిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, బ్యాంకు ఆఫ్ ఇండియా ఎండి అండ్ చైర్మన్ రజనీష్ కర్నాటక్, యూకో బ్యాంకు ఎండి అండ్ సీఈవో అశ్వని కుమార్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, సెంట్రల్ బ్యాంకు ఎండి లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బొల్లాను ఘనంగా సన్మానించిన నర్ర మారెళ్ళ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు



**కనిగిరి సెప్టెంబర్ 15 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొల్లా నరసింహారావును సోమవారం మహాలక్ష్మి మిల్క్ డైరీలో మండలంలోని నర్ర మారెళ్ళ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు శాలువతో సత్కరించి అభినందించారు. నర్ర మారెళ్ళ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గుంటుపల్లి దశరథ రామయ్య, టిఎన్ఎస్ వి జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు, గుంటుపల్లి సుబ్బరాయుడు, గుంటుపల్లి చెంచురామయ్య, చిట్టెటి మాల కొండయ్య, దగ్గుల రవీంద్ర రెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, ఈదల వెంకటరమణయ్య, పోక శంకర్, గంధం పప్పు దాస్, గంధం రాజారత్నం, తదితర టిడిపి శ్రేణులు బొల్లా నరసింహారావును సన్మానించి, అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ బదిలీ.



**మచిలీపట్నం సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గీతాంజలి శర్మాను ఏపీ ఫైబర్ నెట్ ఎండిగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ ఎండిగా విధుల్లో చేరనున్నారు. ఖాళీ అయిన కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ పోస్ట్ కు పలువురు ఆశావాహులు పోటీ పడుతున్నారు. కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గా ఎవరు వస్తారో అని అందరూ ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు.

# కేసులను సత్వరమే పరిష్కరించాలి - ఏడీ సీపీ గుణ్ణం రామకృష్ణ



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 15(వార్తా ప్రభ ప్రతినిధి): పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కారించాలని ఏడీ సీపీ గుణ్ణం రామకృష్ణ ఆదేశించారు. ఇబ్రహీంపట్నం పోలీస్టేషను సోమవారం ఆయన సాధారణ విజిట్లో భాగంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. కేసులను పెండింగ్లో పెట్టుకోకుండా సత్వరమే పరిష్కరించాలన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే నేరాలు, ఘోరాలపై నిఘా పెం చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉపేక్ష వద్దన్నారు. జాతీయ రహదార లపై ప్రమాదాల నివారణకు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీఐ ఎ.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దాయి కుంటలో ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు



హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)మద్దాయికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర్ రావు అధ్యక్షుతన ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయురాలు జవాజి పద్మ విద్యార్థులకు వివిధ పోటీలు వ్యాసరచన, ప్రశ్నావళి, హిందీలో కథలు చెప్పడం వంటివి నిర్వహించి అనంతరం బహుమతులు అందజేశారు. వివిధ హిందీ చార్ట్స్ ద్వారా ప్రదర్శించి విద్యార్థుల్లో హిందీ భాష పట్ల మక్కువను పెంపొందించే కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం గుర్తించిన 18 భాషల్లో హిందీ భారత జాతీయ భాషగా గుర్తించబడిందని ప్రతి ఒక్కరూ హిందీ భాషను నేర్చుకోవడం ద్వారా ఉద్యోగాలలో, పర్యాటక ప్రాంతాల సందర్శించినప్పుడు ఇబ్బంది పడకుండా ఉంటారని పాఠశాల దశలోనే ప్రతి ఒక్కరు హిందీ భాష పట్ల మక్కువ పెంచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు ఎర్రబాల శివరామకృష్ణ, ఉపాధ్యాయులు నాగేందర్ రావు, నవ్య, శివ నాగరాజు, జాన్సన్, టి టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహావీర్ మెమోరియల్ జైన్ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి పాన్ ఇండియా ఐ కానిక్ పురస్కారం ప్రధానం



గుంటూరు, సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) అధ్యాపకులు భావితరాల నిర్మాతలు అని, దేశ ప్రగతి లో అధ్యాపకుల పాత్ర కీలకం గా ఉంటుందని, అధ్యాపకులు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థులలాగా ఉండాలని, కాలంలో మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు విద్యా బోధన చేయాలని శ్రీ మహావీర్ మెమోరియల్ జైన్ డిగ్రీ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ షా లలిత్ కుమార్ జైన్ గారు చెప్పారు.మా కళాశాల లో కంప్యూటర్ అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న కిలారి శ్రీ పద్మ లత కు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరానికి పాన్ ఇండియా ఐ కానిక్ అధ్యాపక పురస్కారం రావడం చాలా సంతోషకర మైన విషయమని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ పురస్కారం పొందిన అధ్యాపకురాలికి సత్కారం చేసి, అభినందనలు తెలియచేశారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ బి అంజయ్య, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్ఞానాన్ని ప్రసాదించే మార్గదర్శకులు గురువులు: రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ





కాకినాడ రూరల్ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) సమాజంలో గురువుల పాత్ర ఎంతో అమూల్యం అని,విద్యార్థులకు ఆధ్యాత్మికంగా భౌతికంగా ఉన్నతమైన జీవితాన్ని అందిస్తారని అన్నారు.గురు పూజోత్సవాన్ని పురస్కరించుకుని కరప ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా స్థాయిలో అవార్డులు పొందిన ఉత్తమ ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 117 జీవో తెచ్చారన్నారు.. ప్రైవేటు పాఠశాలల్లో కేవలం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా బోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ.అవగాహన నైతిక విలువలతో కూడిన విద్యా బోధన ఉపాధ్యాయులు అందిస్తున్నారు అన్నారు. అలాగే నియోజకవర్గంలో 35 మోడల్ స్కూల్స్,మూడు హై స్కూల్స్ ఎంపీ చేయడం జరిగింది అన్నారు.విద్యార్థిని, విద్యార్థులకు నిరంతరం విజ్ఞాన కాంతులు వెదజల్లుతూ వారి ఉన్నతిలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులను సత్కరించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మూసాపేటలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు...



కూకట్ పల్లి, సెప్టెంబర్15(వార్తాప్రభ):కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలో ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన మీలాద్ ఉన్నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముసపేట ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్,వెంకట సుబ్బారావు, ఎస్ఐలు రామకృష్ణ,శ్రీనివాస్ బాబు,మల్లేష్, మన్నెం కృష్ణ, మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చున్నుపాషా,ఎండి యూసుఫ్ పాషా,ఆటో యూనియన్ సభ్యులు గౌస్, సమీర్,మహమ్మద్,యూసుఫ్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్య ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ....



కూకట్ పల్లి,సెప్టెంబర్15 (వార్తాప్రభ):కూకట్ పల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన సౌమ్య ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ షాప్ ను పిఎసి చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

### అక్రిడిటేషన్ పాలసీపై యాక్షన్ ప్లాన్
### జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష



హైదరాబాద్ సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డ్ లు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ%ఒ%పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హై పవర్ కమిటీని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. ర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ లోనే టాక్సీ ప్లేట్లకు బ్రేక్ చెయ్యండి



నందిగామ సెప్టెంబర్ 15 ( వార్త ప్రభ ):నందిగామ రెవెన్యూ డివిజనల్ కార్యలయం వద్ద టాక్సీ కారు, ఆటో డ్రైవర్స్ మరియు ఓనర్స్ సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగాసిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ ట్యాక్సీ నెంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలకు పాత పద్ధతిలోనే నందిగామ ఆర్ టి ఓ కార్యాలయం వద్దనే బ్రేక్ చేయించుకునేందుకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం విజయవాడ రూరల్ మండలంలోని నున్నలో ఒక ప్రైవేట్ ఏజన్సీ వారికి కేటాయించి అక్కడే బ్రేక్ చేయించుకోవాలని నిర్ణయించారు. దీనివల్ల నందిగామ నియోజకవర్గంలో ఉన్న వాహనాలు మొత్తం నున్నకు వెళ్లి బ్రేక్ చేయించాల్సి వస్తున్నది. దీనివల్ల టాక్సీ డ్రైవర్స్ %ఒ% ఓనర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు. నున్నలో కూడా రకరకాల నిబంధనలతో బ్రేక్ చేయించుకోవాలంటే నాలుగు నుండి ఐదు రోజులు పడుతుందని తెలిపారు.కావున ట్యాక్సీ డ్రైవర్స్ %ఒ% ఓనర్స్ పడుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని గతంలో మాదిరిగానే నందిగామ ఆర్టీవో కార్యాలయం వద్దనే బ్రేక్ చేయించుకునేందుకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సయ్యద్ ఖాసీం, కరి వెంకటేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ నాయకులు గోపీనాయక్,టాక్సీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొమ్ము పండు, వై నరసింహారావు, కస్తాల శేషగిరి, మోహన్ రావు, కరీయ్, సంజీవరావు, రాములాల్,జానీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలి. -డా.బి.రమేష్ రెడ్డి





మైలవరం : సెప్టెంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) భారతదేశ గర్వించదగ్గ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి అన్నారు.ప్రఖ్యాత ఇంజనీర్ సర్ భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా కళాశాల యన్.యస్.యస్, మెకానికల్ మరియు ఆటోమొబైల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాల వేశారు.అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీర్లు తమ ఆలోచనలకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. భారత దేశంలోనూ, మన రాష్ట్రంలోనూ "మేకిన్ ఇండియా" స్ఫూర్తి ఊపందుకుంటున్న ఈ తరుణంలో సమాజానికి, దేశానికి ఊతం ఇచ్చే ఆవిష్కరణ లు రావలిసిన అవసరం ఉందన్నారు.అతి సాధారణ స్థాయిలో ఉద్యోగ జీవితాన్ని ఆరంభించి తన ప్రతిభతో, ఆలోచనలతో నీటి పారుదల రంగంలో విశిష్ట సేవలందించి, భారత ప్రభుత్వంలో 'భారత రత్న'బిరుదును, బ్రిటిష్ గవర్నమెంటు నుంచి 'సర్' బిరుదును అందుకున్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం యువ ఇంజనీర్లకు ఆదర్శప్రాయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్స్, వివిధ విభాగాధిపతులు, యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివహరిప్రసాద్, శ్రీ ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో జోగి ను అడ్డుకున్న పోలీసులు

- బూడిద అక్రమ నిల్వలపై కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తుండగా ఘటన




-ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి): స్థానిక రింగ్ సెంటర్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సోమవారం ఉదయం కొద్దిసేపు హైడ్రామా నడిచింది. ఎన్టీటీపీఎస్ కాలుష్యం, బూడిద డంప్ యార్డులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం అందించేందుకు తన నివాసం నుంచి కారులో బయలుదేరిన మాజీ మంత్రి జోగి రమేష్ ను రింగ్ దాటి వెళ్లకుండా గాంధీ బొమ్మ వద్ద బారికేడ్లు పెట్టి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జోగి రమేష్ కారులోనే ఉండిపోయారు. ఆయన అనుచరులు వినతిపత్రం ఇచ్చేందుకు కూడా వెళ్లనీయకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కొద్దిసేపటి తర్వాత పోలీసులు మాజీ మంత్రిని విజయవాడ పంపారు. ఈ సందర్భంగా జోగి మీడియాతో మాట్లాడారు. బూడిద టెండర్ ప్రక్రియను రద్దు చేసి లోకల్ లారీ యజమానులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. లారీ ఓనర్ల ఉద్యమానికి తాను పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

## కేర్ హౌస్ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో లైఫ్ లైన్ మెడికూర్, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రుల అనుసంధానం తో ఉచిత వైద్య శిబిరం...

### 150కి పైగా మందికి పరీక్షలు చేసి సంబంధిత మందులు అందించిన ఫౌండేషన్ సభ్యులు రేంజుమోన్



జవహర్ నగర్, సెప్టెంబర్ 15:(వార్తా ప్రభ)జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీలో కేర్ హౌస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లైఫ్ లైన్ మెడిక్యూర్, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రుల అనుసంధానంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో దాదాపు 150 మందికి పైగా బీపీ, షుగర్, జనరల్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం వారి ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా మందులు అందజేసి, సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.కేర్ హౌస్ ఫౌండేషన్ కో-ఫౌండర్ రేంజుమోన్ మరియు జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుంటే సమాజం బాగుంటుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సార, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి సీనియర్ మేనేజర్ మహేందర్,అనిత సీనియర్ అప్టెమ్రిస్ట్, లైఫ్ లైన్ మెడిక్యూర్ ఇంచార్జి శ్రీదేవి, గణేష్, అంజి, మథర్ థెరిస్సా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బూడిద వేంకటేష్, మంజుల, రవి, కిషోర్, రమేష్ చారి, భాస్కర్ గౌడ్, శారదా, బాల మురళి, సుధా, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు కాలనీ నివాసులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



కోదూరు,సెప్టెంబర్15( వార్తా ప్రభ) :కోదూరు శివారు స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాలలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను పాఠశాల హెచ్ఎం మెండు ఉమామహేశ్వరావు ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి.సోమవారం కోదూరు ఎస్సై కె చాణిక్య, మండల విద్యాశాఖ అధికారి టివిఎం రామదాసు,పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో కోదూరు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు తిమ్మన వెంకట నాంచారయ్య, కోదూరు పిఏసిఎస్ అధ్యక్షులు పూత బోయన కరుణ్ కుమార్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ వెన్న గజేంద్రరావు, వార్డ్ మెంబర్ మెండు అర్జున్ రావు,కాగితాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు హర్షం వ్యక్తం చేసిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు.

### నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి



కీసర, నాగారం, సెప్టెంబర్ 15:(వార్త ప్రభ) నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ఇందిరా ప్రియదర్శిని కాలనీకి చెందిన బరిగే లక్ష్మీ రాజు కు ఇందిరమ్మ ఇల్లు అమలు కావడంతో హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఇందిరమ్మ ఇల్లు స్లాపు వేస్తున్నామని లబ్దిదారులు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు సీనియర్ నాయకులు చిన్నంరాజు సతీష్ గౌడ్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోహం నర్సింగ్ రావు,కాలనీ అధ్యక్షుడు సంజీవ గౌడ్,సంగీత, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం : సెప్టెంబర్ 15:(వార్త ప్రభ) ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందిన రోగులకు యార్లగడ్డ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్ధిక సాయం చెక్కులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని గన్నవరం మండలంలోని 27 మంది లబ్ధిదారులకు రూ. 14.48 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని 37 మందికి రూ.19.42లక్షలు, బాపులపాడు మండలంలోని 22 మందికి రూ. 9.83లక్షలు, ఉంగుటూరు మండలంలోని 11 మందికి 5.43 లక్షలు వెరసి మొత్తం 97 మందికి రూ.49.27 లక్షల విలువ చేసే చెక్కులను సోమవారం రాత్రి గన్నవరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్రావ్ రోగుల కుటుంబ సభ్యులకుఅందచేశారు. సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువమందికి సాయం అందించినట్లు చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్న రామారావు, నాయకులు కోటగిరి వరప్రసాద్, కాసర్నేని రంగబాబు, రేవంత్, అర్నేపల్లి సూరిబాబు, జాస్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం లో మెడికల్ దందా..!

- బ్రాండెడ్ పేరుతో నాసిరకం మందులు
- వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయం
- కొన్ని షాపుల్లో ఎంఆర్పీ కంటే అధిక ధరకు విక్రయం
- కొన్న వాటికి బిల్లులూ ఇవ్వడం లేదు
- మెడికల్ షాపుల్లో కనిపించని ఫార్మసిస్టులు
- అమలుకాని ఫార్మా చట్టాలు...?
- కొరవడిన ఔషధ నియంత్రణ అధికార యంత్రాంగం పర్యవేక్షణ





**మైలవరం,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని మెడికల్ షాపుల్లో ఫార్మా చట్టాలకు విరుద్ధంగా మందుల దందా యథేచ్ఛగా సాగుతోంది. ప్రజల ఆరోగ్యంతో మెడికల్ మాఫియా చెలగాటమాడుతోంది.మందుల చీటి లేకున్నా పరవాలేదు...డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉన్నప్పటికీ మెడికల్ షాప్ సిబ్బంది చెప్పిందే వేదం.చేసిందే శాసనం.ఆ మందు ఈ మందు అనే తేడా లేదు. వైద్యుడు రాసిన చీటి లేకుండానే బ్రాండెడ్ పేరిట రెండో రకం, అలాగే షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ కు చెందిన అసలు మందులతోపాటు నకిలీ మందులను మెడికల్ షాపులు యథేచ్ఛగా అమ్మేస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.కొన్ని మెడికల్ షాపుల నిర్వాహకులు ఔషధాలను ఎంఆర్పీ రేటు కంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నాయి.కొన్ని మందుల కు రోగులకు బిల్ కూడా ఇవ్వటం లేదు.నిషేధిత మందుల విక్రయిస్తున్నట్లు సమాచారం.రోగులను పరీక్షించి వ్యాధిని నిర్ధారించి వైద్యులు రాసిన ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు అమ్మాలి.కాని ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకున్నా రోగి ఏ మందు అడిగితే అది ఇచ్చేస్తున్నారు. వినియోగదారులకు అమ్మే మందులకు ఎలాంటి బిల్లులు ఇవ్వటంలేదు. ఒకవేళ ఆ మందులు వికటిస్తే తాము అమ్మలేదని బుకాయిస్తున్న ఘటనలు నిత్యకృత్యమయ్యాయి.కీలకమైన డ్రగ్స్ లేకుండానే తక్కువ ఉత్పత్తి వ్యయంతో తయారు చేసిన మందులను హోల్సేల్ వ్యాపారులు రిటైల్ వ్యాపారులకు అతితక్కువ ధరకే అమ్ముతున్నారు.అసలు మందుల ధరల కంటే ఈ మందుల ధరలు దాదాపు 70శాతం తక్కువ ధరకు మెడికల్ షాపులకు లభిస్తున్నాయి.ఈ నాసిరకం ఔషధాలను బ్రాండెడ్ మెడిసిన్ ధరలతో రోగులకు అంటగడుతున్నారు.కొన్ని ఫార్మా ఉత్పత్తి కంపెనీలు, మెడికల్ షాపులు అయితే తాము తయారు చేసిన మందులనే రాసేలా వైద్యులకు నజరానాలు ఇస్తున్నాయి.ఫార్మసీ చదివాక ఉన్నత చదువులు చదివేవారి సర్టిఫికెట్లను అద్దెకు తీసుకుని లైసెన్సు కోసం దరఖాస్తు చేస్తున్నారు.సర్టిఫికెట్లో ఉన్న ఫార్మాసిస్టు పేరుతోనే లైసెన్సు మంజూరవుతోంది.సదరు ఫార్మాసిస్టు మెడికల్ షాపులో తప్పనిసరిగా ఉండాలి.ఒక్కసారి అనుమతి వచ్చాక ఫార్మాసిస్టు ఆ మెడికల్ షాపులో దర్శనం ఇవ్వటం లేదు.అవగాహన లేనివారితో మందుల అమ్మకాలు జరుపుతున్నారు. మెడికల్ షాపు పేరిట లైసెన్సు తీసుకుని మెడికల్ అండ్ జనరల్ షాపులను నడు పుతున్నారు.మెడికల్?షాపు నిర్వహణకు డీ ఫార్మసీ, లేదా బీ ఫార్మసీ పూర్తి చేసి ఉండాలి. స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలి. షాపులో తప్పనిసరిగా ఫార్మసిస్ట్ హాజరు కావాలని.అన్ని విక్రయాలు, మందుల నిల్వల పై రికార్డులు మెయింటైన్ చేయాలి.కానీ ఇలా ఎక్కడా చేయకపోవడం గమనార్హం.

**మెడికల్ షాపులు నిబంధలను తుంగలోతొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం నిర్వహిస్తున్నారు. సర్టిఫికెట్ ఒకరిదైతే షాపు నిర్వహించేది మరొకరు. ఇలా పట్టణం నుంచి పల్లెటూరు వరకు మెడికల్ దందా జోరుగా కొనసాగుతోంది. ప్రజారోగ్యానికి కీలకమైన ఫార్మసీ రంగంలో నిబంధనల ఉల్లంఘనలకు నిలువెత్తు నిదర్శనం గా మెడికల్ షాపులు మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సర్టిఫికెట్ మాత్రం ఎవరో ఒక ఫార్మసిస్ట్ పేరున ఉండగా, షాపు నడిపే వారు మాత్రం ఏ అర్హత లేని వ్యక్తులే కావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.ఫార్మసీ అంటే మందులు అమ్మే చోటు మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కేంద్రం.అలాంటి ఘనత కలిగిన వ్యవస్థ నేడు డబ్బుకోసం మాయాజాలంగా మారుతోంది.**

**నియంత్రణ లేకపోతే అనర్థాలే:** మెడికల్ షాపులపై నియంత్రణ లేకుండా పోతోంది. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే కౌంటర్ సేల్స్ యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. మెడికల్ షాపు ఒకరి పేరు మీద ఉంటే అందులో రోగులకు మందులు అమ్మేవారు మరొకరు.మందులు అమ్మేవారికి ఎలాంటి ఫార్మాసీ క్వాలిఫికేషన్ కాని, ఔషధాలపై కనీస అవగాహన ఉండటం లేదు.ప్రిస్క్రిప్షన్ లో బ్రాండెడ్ మందులనే వైద్యుడు రాసినా....ఆ పేరుతో తమ వద్ద ఉన్న మందులనే రోగులకు మెడికల్ షాపుల యజమానులు అంటగడుతున్నారు.దీంతో రోగులకు వ్యాధులు త్వరగా తగ్గటం లేదు.వ్యాధి తీవ్రతముదిరి ప్రాణాలకే ప్రమాదం మేర్పడుతోంది.ఈ వ్యవహారంపై నియంత్రణశాఖ నియంత్రణ ఎంతో అవసరం.



**పట్టించుకోని జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారులు :** ఇంత జరుగుతున్నా జిల్లా ఔషధ నియంత్రణశాఖ అధికారులు పట్టించుకోవటం లేదని మైలవరం పట్టణ ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిత్యం మెడికల్ షాపులను తనిఖీ చేయాల్సిన జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారులు మైలవరం పట్టణంలోని మెడికల్ షాపుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఠంచన్ గా మామూళ్ళు అందుతున్నందునే అక్రమాలకు పాల్పడుతున్న మెడికల్ షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నా యి.

# భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** ప్రపంచంలో అత్యుత్తమ ఇంజనీర్ గా గుర్తింపు తెచ్చుకున్న స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు .ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశం కాకుండా యావత్ ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి విశ్వేశ్వరయ్య అని,ఆయన మేధాశక్తి తో కట్టిన ఆనకట్టలు, ప్రాజెక్టులు,ఎన్నో అభివృద్ధి పనులకుసంబంధించిన ప్లాన్లు ఇవ్వడంలో చేసిన కృషి కళ్ళకు కట్టినట్లుగా మోక్షగుండం కనిపిస్తున్నారని అన్నారు.1861 సెప్టెంబర్ 15 న కర్ణాటక రాష్ట్రం మద్దేనహళ్లి లో జన్మించారని,1881లో డిగ్రీ పూర్తి చేసి, పుణె లో ఇంజనీరింగ్ ఉపకార వేతనంతో చదివి , బొంబాయి లో ఏ ఈ గా ఉద్యోగంలో చేరారని,తర్వాత ఇండియన్ ఇరిగేషన్ కమిషన్ లో చేరారు.1908 లో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తి దాదాపు 15000 మంది మృత్యు వాత పడగా,అటువంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా తాగునీటి వరప్రదాయినులైన జంట జలాశయాలను(ఉస్మాన్ సాగర,హిమాయత్ సాగర్) నిర్మింపజేశారు.విశాఖలో సముద్రపు అలల ఉధృతి తగ్గించడానికి తిరుపతి ఘాట్ రోడ్ నిర్మాణం మొదలగునవి ఈయన కృషికి మచ్చుతునకలు అని,ఈయన సేవలకు భారత ప్రభుత్వం 1955లో అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించిందని, బ్రిటీష్ ప్రభుత్వం అత్యుత్తమ పౌర పురస్కారం బ్రిటీష్ నైట్ హుడ్ ను అందించిందని సూర్య ప్రకాష్ అన్నారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్ రాజ్యలక్ష్మి, యేసుబాబు మురళీ కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరమే లేదు-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

### -జి.కొండూరు కమ్యూనిటీ హాలులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే







**జి.కొండూరు,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :**జోగి రమేష్ విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరమే లేదని అతనినోరు మున్సిపాలిటీ డ్రైనేజీ లాంటిందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు.స్థానిక కమ్యూనిటీ హాలులో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జి.కొండూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6,18,045 లు విలువగల చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇప్పటివరకు 1100 మందికి పైగా దాదాపు రూ.9 కోట్లు మంజూరు చేయించినట్లు స్పష్టం చేశారు.

**ఏనుగులు పోయే దారిలో కుక్కలు మొరుగుతాయి:** ఏనుగులు పోయే దారిలో కుక్కలు మొరుగుతూ వుంటాయనీ,జోగి వ్యాఖ్యలు గురించి పట్టించు కోవాల్సిన అవసరం లేదనని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ అన్నారు.జోగికి పద్ధతిగా సంస్కారవంతంగా మాట్లాడటం చేతకాదన్నారు. కుక్కలకు పిచ్చి పరాకాష్టకు చేరిన తరువాత ప్రజలే పిచ్చికుక్కలను మట్టు పెడతారన్నారు. పెడన నుంచి ఒకసారి పోటీ చేసి, రెండోసారి పోటీ చేయలేదని, మూడో సారి పోటీ చేసి నాల్గవ సారి పోటీ చేయలేదన్నారు.తాను రెండు పర్యాయాలు మైలవరం నియోజకవర్గం నుంచి వరుసగా పోటీ చేసి గెలిచానన్నారు. గత ఎన్నికల్లో జోగి రమేష్ జిల్లాలోనే భారీ మెజార్టీతో ఓడిపోతే, తను మైలవరంలో జిల్లాలోనే అత్యంత మెజారిటీతో గెలుపొందినట్లు వెల్లడించారు.ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత దూషణలు పెరిగి, విలువలు దిగజారిపోయిన తర్వాత ఎన్ని మాట్లాడుకున్నా ప్రయోజనం ఉండదన్నారు.నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషించే అర్హతలు జోగికి లేవని ఎద్దేవా చేశారు. జోగి రమేష్ విమర్శలకు కూటమి నాయకులంద రూ చెప్పాల్సిన సమాధానం చెప్పారన్నారు. వైసీపీలో మంత్రిగా ఉండి సొంత సామాజిక వర్గానికి పోస్టులు అమ్ముకుని సొమ్ము కూడపెట్టుకున్న వ్యక్తి జోగి రమేష్ అన్నారు. అవినీతికి అడ్డా జోగి రమేష్ అనీ,పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగిన చందంగా జోగి వ్యవహరిస్తున్న తీరు ఆస్యాస్పదం అన్నారు. తనను నందిగామ నుంచి ఇక్కడకు వచ్చి పోటీ చేశానని ప్రస్తావించే జోగి మరి ఇక్కడ నుంచి పెడన వెళ్లి ఎలా పోటీ చేశాడని ప్రశ్నించారు. అలాగే స్థానికత గురించి మాట్లాడే నైతిక హక్కు జోగికి లేదన్నారు. వాస్తవానికి వారి కుటుంబం జగ్గయ్యపేట నుంచి వచ్చి ఇక్కడ స్థిర పడింద న్నారు.ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడ నుంచైనా పోటీ చేస్తారని, ప్రజల మద్దతు ఉంటే ఎవరు, ఎక్కడైనా సరే గెలుస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.విలువలు, వ్యక్తిత్వం లేని వారి గురించి మాట్లాడటం సమయం వృధా అన్నారు.గత ఏడాది అకాల వర్షాలు కారణంగా మైలవరం నియోజకవర్గంలో పడిన 147 గండ్లను మళ్లీ వర్షాలు కురిసే నాటికి వ్యవసాయ సీజన్ లోపు అన్నింటినీ పూడ్చివేసినట్లు ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు.

**ఎరువులు కొరత లేకుండా చేశాం:** మైలవరం నియోజవర్గంలో రైతులకు ఎరువులు కొరత లేకుండా అటు మార్కెటింగ్ శాఖ అధికారులు, ఇటు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ లతో సమన్వయం చేసుకుంటూ నిర్దిష్ట కాల వ్యవధిలో తగు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

**రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించాం:** మైలవరం నియోజకవర్గంలో పలు రహదారుల అభివృద్ధికి ఎస్టిమేట్ లు తయారు చేయించి ప్రభుత్వానికి ప్రతిపాదాలను పంపించా మని ఎమ్మెల్యే వసంత వెల్లడించారు.మైలవరం నుంచి నూజివీడు వెళ్లే రోడ్డుకి రూ. 6 కోట్ల శాంక్షన్ అయ్యాయని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభిస్తారని తెలిపారు.అలాగే తొలి ప్రాధాన్యతగా కందులుపాడు నుంచి గణపవరం అడ్డరోడ్డు వరకు రహదారి అభివృద్ధి పనులు చేయాల్సింది గా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని పేర్కొన్నారు. నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలోఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలి

- ఈ నెల 15 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు ఇంటికి వచ్చి పశువులకు టీకాలు వేస్తారు
- పుల్లూరులో గాలి కుంటివ్యాధిపై అవగాహన సదస్సులో పాల్గొన్న డాక్టర్.హనుమంతరావు



**మైలవరం,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్.హనుమంతరావు పేర్కొన్నారు.మైలవరం మండలంలోని పుల్లూరు పశువైద్యశాలలో సోమవారం పశు పోషకులకు గాలి కుంటివ్యాధి, దాని నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు విచ్చేసిన డాక్టర్ హనుమంతరావు గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని స్థానిక పశువైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా పాల ఉత్పత్తులలో నాణ్యతను పెంచుతాయన్నారు.ఈనెల 15వ తేదీ నుంచి అక్టోబర్ 15 వరకు ఇంటి వద్దకే వచ్చి టీకాలు వేస్తారని తెలిపారు.పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్, సహాయ సంచాలకులు హరిహరనాథ్, మండల పశువైద్యాధికారి డాక్టర్ సుమంత్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు వి.కుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి, అప్పిడి సాంబిరెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

# భారతదేశ గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య - హెచ్ ఎం దారపురెడ్డి భాస్కర్ రావు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** మద్దయికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య గొప్ప రాజనీతిజ్ఞుడు, సివిల్ ఇంజనీరు, బహుక ప్రజ్ఞాశాలి, భారతరత్న అవార్డు గ్రహీత నేటి తరం ఇంజనీరులకు స్ఫూర్తి ప్రదాత. సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు నివాళులర్పించారు. ఆయన ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఐదవ కింగ్ జాబ్స్ నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఇండియన్ ఎంపైర్ అనే బిరుదుని సత్కరించారు. శ్రీలంక మరియు టాంజానియాలో కూడా ఈరోజు ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారు మైసూర్ లో గల ప్రముఖ ఆనకట్ట కృష్ణరాజసాగర్ డ్యాం నిర్మాణంలోనూ, 1900 సంవత్సరంలో హైదరాబాదు నగరాన్ని వరదల నుంచి రక్షించడానికి ఒక వ్యవస్థను రూపొందించినప్పుడు ఆయనకు మంచి పేరు లభించింది. తిరుమల తిరుపతి మధ్య గల రోడ్డు నిర్మాణాన్ని ప్రణాళికను రూపొందించారు. ఆయన తన జీవిత ప్రయాణంలో ఇతరులకు సేవ చేయటంలో "గంధపు చెక్కల అరిగిపో గాని ఇనుప ముక్కలా తుప్పు పట్టకు" అని సూచించారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి గోశాలను సందర్శించిన డిఏహెచ్ఓ.





**చల్లపల్లి/అవనిగడ్డ,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి చెందిన గోశాలను జిల్లా జంతు సంపద సంయుక్త సంచాలకులు (డిఏహెచ్ఓ) ఎం. చిన్న నరసింహులు , మోపిదేవి వెటర్నరీ డాక్టర్ నందకిషోర్ తో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గోశాలలో ఉన్న ఆవులను పరిశీలించి, ఈ సీజన్లో వచ్చే గాలికుంటు (ఎఫ్ఎండి) వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా వ్యాక్సిన్ వేశారు. ఆవులను సంరక్షించడంలో పాటించవలసిన జాగ్రత్తలు, పరిశుభ్రత మరియు ఆహార నియమాలు గురించి ఆలయ సిబ్బందికి వివరించారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకోగా, ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూదన్ రావు వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ ఐ శంకర్ నాయక్ ను కలిసిన మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అజాద్



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట -2 ఎస్.ఐ. గా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ నాయక్ గతంలో పెనుగంచి ప్రోలు,వత్సవాయి,స్టేషన్ లో ఏఎస్ఐగా పనిచేసిన శంకర్ నాయక్ ను పెనుగంచిప్రోలు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అజాద్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# విశ్వ బ్రాహ్మణ డైరెక్టర్ గా తునికి పాటి శివ నియామకం



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు తునికి పాటి శివ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కోర్పొరేష్ డైరెక్టర్ గా నియమితులైన్నారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్త ర్వులు జారిచేసింది.ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కోర్పొరేష డైరెక్టర్ గా తనను నియమించడం ఎంతో సంతోషం గా ఉందని విశ్వ బ్రాహ్మణ కోర్పొషన్ అభివృద్ధి కీ కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, లకు కృతజ్ఞతలు తెలిపారు..

# ఎగ్ కార్ట్ అందించిన కాగిత



**పెడన,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** శాసనసభ్యులు పార్టీ ఆఫీసు నందు పెడన మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన పంతగాని సుహాసిని కి రూ.50 వేలు విలువ చేసే ఎగ్ కార్ట్ ను సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ప్రజలంతా రోజు కోడి గుడ్లు తినాలనే లక్ష్యంతో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం రూ.50 విలువ చేసే యూనిట్ ను ఎన్ ఇ సీసీ భాగస్వామ్యంతో ఉచితంగా సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ జడ్పీటీసీ అర్జా నగేష్ సీరం ప్రసాద్ పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య ఎంపీడీఓ జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ బి వెలుగు ఏపీఎంశ్రీదేవి సి సి లు పాల్గొనడం జరిగింది.

# విశ్వ కర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**అమలాపురం,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి.విశ్వ కర్మ ప్రభువు గొప్పతనాన్ని గుర్తిస్తూ విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘం అభ్యర్థనను మన్నించి తగిన విధంగా రాష్ట్ర ఉత్సవంగా జరుపు కోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పి.జ్యోతి లక్ష్మి దేవి తెలిపారు. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో విశ్వకర్మ జయంతి జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. దీనికి సంబంధించి ఈ నెల 17 తేదీ ఉదయం 10.30 గంటలకు డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,కలెక్టరేట్ గోదావరి భవన్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈనెల 17న జరిగే విశ్వకర్మ జయంతిని జిల్లా స్థాయి ఉత్సవంగా జరుపు కోవడం జరుగుతుందని విశ్వ బ్రాహ్మణ సమాజానికి చెందిన సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# ఎంపీ నీ కలిసి ప్రాజెక్టుపై వినతి పత్రం అందజేసిన పొన్నం బాలాజీ..



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 15 (వార్తాప్రభ) :** పోలంపల్లి డ్యాం రైతుల ఇబ్బందులను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ఎంపీ కేసినేని చిన్నిని పెనుగంచిప్రోలు మండలం లోని గుమ్మడిదుర్రు కు చెందిన పోలంపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొన్నం బాలాజీ కలిసారు. ఈ సందర్భంగా డ్యాం చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల పోలంపల్లి డ్యాం కింద ఉన్న సుమారు 30 వేల ఎకరాల రైతులు ఎంతో ఇబ్బంది గురవుతున్నారని, తాత్కాలిక మరమ్మత్తుల కోసం సుమారు 25 లక్షలు అవసరమని తద్వారా ఎంపీ నిధుల ద్వారా ఆ నిధులను ఏర్పాటుచేసి రైతుల ఇబ్బందులను గమనించి ఆదుకోవాలని వినతి పత్రం అందజేశామని, అదేవిధంగా ఈ డ్యామ్ కు శాశ్వత పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేయాలని కోరడం జరిగింది. ఎంపీ సానుకూలంగా స్పందించడం ఎంతో సంతోషకరమని ఈ యొక్క కార్యక్రమానికి సహకరించినటువంటి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి వివిధ హోదాల్లో ఉన్న నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి డ్యాం వైస్ చైర్మన్ చిట్టూరి మౌలేశ్వరరావు, నందిగామ మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188